
16వ పేజీలో...

## తుమ్మల కృషి...
## ఖమ్మంలో
## సింథటిక్ ట్రాక్

క్రీడా సదుపాయాల దిశగా మంత్రి తుమ్మల అడుగులు..

రూ.8.50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాల అథ్లెటిక్ ట్రాక్ ..

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 10, మార్చి 2026 16 పేజీలు

భూబాధితులకు, పోలీసులకు మధ్య తోపులాట..

సొమ్మసిల్లిన మహిళా కానిస్టేబుల్..

పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు..



# ఖమ్మంలో.. ఉద్రిక్తత

## ఎమ్మెల్సీ కవిత ఆందోళన...

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** ఖమ్మం నగర సమీపంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అక్రమంగా ఇండ్లు నిర్మించుకున్న పేదల ఇండ్లను కూల్చివేసిన సంఘటన రోజురోజుకు అనేక మలుపులు తిరుగుతుంది. ఒకవైపు అధికార యంత్రాంగం భూదాన భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న వారి స్థితిగతులను,సామాజిక పరిస్థితులను తెలుసుకొనేందుకు రెవిన్యూ అధికారులతో సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సర్వే ఆధారంగా వారిలో అర్హులైన పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని గత వారం రోజుల క్రితం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్న విషయం విధితమే.

2వ పేజీలో...



అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే,,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇలా ప్రభుత్వం పేదలకు న్యాయం చేసేందుకు ముందుకు వెళుతుండగానే మరోవైపు బాధితులకు అండగా పలు పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు మద్దతు ఇస్తున్నారు. వారి మద్దతుతో ఖమ్మంలో రోజుకు ఒకచోట ఆందోళనలు, నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి.





## జాగృతి అధ్యక్షురాలు
# కవిత అరెస్ట్
### ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగు మట్ల భూదాన్ భూమిలో ఇండ్లు కోల్పోయిన బాధితుల పక్షాన అండగా నిలిచి పోరాడేందుకు వచ్చిన జాగృతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితను,విషాదారన్ మహారాజ్‌లను ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ చూపారు.

2వ పేజీలో...

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల
# పరిపుష్టికి చర్యలు...

ఖమ్మం వైద్య విభాగం,మార్చి9(ప్రభాతవార్త) పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆసుపత్రి లో పారిశుద్ధం పనులు పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ లోని


2వ పేజీలో...

పట్టణ ప్రాథమిక ఆరోగ్గ కేంద్రం ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- హస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుద్ధం పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో పారిశుద్ధం పనులు నిర్వహించాలి
- ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

# ఖమ్మంలో ఉద్రిక్తత....

## మొదటి పేజీ తరువాయి..

### మాజీ ఎమ్మెల్సీ కవిత ఆందోళనతో ఖమ్మంలో ఉద్రిక్తత...

మాజీ ఎమ్మెల్సు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఎస్సీ,ఎస్టీ బీసీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్ లు ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో గల అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి చేరుకొని బాధితులను పరామర్శిం చారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి నడుచుకుంటూ జడ్పీ సెంటర్ కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి అక్కడ ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు 62 ఎకరాల భూదాన భూమిలో 1865 పట్టాలను సాధించి తీరుతామని అన్నారు.భూమి పైకి వచ్చే అర్హత పోలీసులకు లేదన్నారు. బాధితులు అందరూ ఆవేశంతో కాకుండా ఆలోచనతో ముందుకు సాగాలన్నారు.ఐక్యతతో ముందుకు వెళ్ళినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇప్పటికే బాధితులను పరామర్శించిన నాయకులు విజిటింగ్ కోసమే వచ్చారని, బాధితులకు న్యాయం జరగాలని వారికి లేదన్నారు. తాను ఖమ్మం బయలుదేరే ముందు కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి,వామపక్షాల నాయకులను తమతో బాధితులకు అండగా రావాలని కోరానని కానీ వారు అప్పటికే వచ్చి వెళ్ళాము అని చెప్పారన్నారు. పరామర్శించడం కాదు పరిష్కారం దిశగా పోరాడేందుకు రావాలన్నాను కానీ ఏ ఒక్కరు రాలేదని అన్నారు.కలెక్టర్ వచ్చి పట్టాలిచ్చే వారికి ఆందోళన విరమించేది లేదని చెప్పారు. యుద్ధం చేయకుండా పేదవాడికి న్యాయం జరగదు అన్నారు.తాను విజి టింగ్ నాయకురాలని కాదని మీకు న్యాయం జరిగే వరకూ పోరాడుతానని హామీ ఇచ్చారు.. పునరావాస కేంద్రంలో ప్రభుత్వం ఎలాంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేదని, నిరుపేదలు అంటే ఇంత చులకన అని ప్రశ్నించారు. ఎక్కడైతే ఇండ్లు కోల్పోయారో అక్కడే వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల ఇండ్లను కూల్చిన కలెక్టర్ ను వెంటనే భద్రపు చేయాలని డిమాండ్ చేశారు కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. సుమారు రెండు గంటల వరకు జడ్పీ సెంటర్లో ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు వచ్చి వారిని అక్కడి నుండి ఖాళీ చేయాలని చెప్పినప్పటికీ ఆందోళనకారులు వినలేదు. దీంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య జరిగిన తోపులాటలో ఓ మహిళా కానిస్టేబుల్ సోమ్మశిల్లి పడిపోయారు. ఆమెను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆందోళన సందర్భంగా పోలీసులు పలువురిని అరెస్టు చేసి వన్ టౌన్, టూ టౌన్ కి తరలించారు..

# జాగృతి అధ్యక్షురాలు కవిత అరెస్ట్

## మొదటి పేజీ తరువాయి..

అంబేద్కర్ భవన్ లో ఇండ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించేందుకు వచ్చిన కవిత ముందుగా బీసీ, ఎస్సి,ఎస్టీ రాష్ట్ర జేఏసీ ఛైర్మన్ విశారదాన్ మహరాజ్,యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకుడు రాజేష్ దత్త,కార్యకర్తలు మరియు భూదాన్ బాధితులతో కలిసి జడ్పీ సెంటర్ లో ధర్నా చేపట్టేందుకు బయల్దేరారు.ఈ క్రమంలో పోలీసులు నిలువరించేందుకు ప్రయత్నించగా వారిని నెట్టివేసి ప్రదర్శనగా ఖమ్మం జడ్పీ సెంటర్ వరకు వచ్చారు.అక్కడ అంబేద్కర్ విగ్రహానికి కవిత పూలమాల వేసి ధర్నాలో కూర్చున్నారు.జిల్లా కలెక్టర్ వచ్చి భూదాన్ బాధితులకు సమాధానం చెప్పే వరకు ధర్నాను విరమించేది లేదని స్పష్టం చేశారు.దింతో ఆమెకు మద్దతిగా ఎస్సి,ఎస్టీ,బీసీ నాయకులు,బాధితులు నాలుగు వైపులా రోడ్డుపై భైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేశారు.నాలుగు గంటల పాటు ట్రాఫిక్ ను స్తంభిపజేసి,జనజీవనానికి తీవ్ర ఇబ్బంది కలిగించారు.హాస్పిటల్ కు,కాలేజ్ కు పనుల నిమిత్తం వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసులు నచ్చ చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ నాయకులు ఏమాత్రం వినిపించుకోలేదు.టౌన్ ఏసీపీ రమణ మూర్తి కలుగ జేసుకున్న ఫలితం లేకపోవడంతో అదనపు పోలీస్ ల సహకారంతో,ధర్నా లో పాల్గొన్న నాయకులను ఒక్కొక్కరుగా వాహనాలపై ఎక్కించి ఖమ్మం వన్ టౌన్,టూ టౌన్,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు.ఈ క్రమంలో ఓ మహిళ కానిస్టేబుల్ పై భూబాధిత మహిళలు దాడి చేయడంతో ఆమెకు శ్వాస ఇబ్బంది అవ్వడంతో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు.చివరకు కవితను,విషాదారన్ మహరాజ్ లను కూడా బలవంతంగా పోలీస్ వాహన ఎక్కించి ఖమ్మం రూరల్ మండలం పోలీస్ స్టేషన్ కు తరలించారు.పలువురిపై ఖమ్మం వన్ టౌన్,రఘునాథ పాలెం,చింతకాని ఇతరేతర పోలీస్ స్టేషన్ లలో అరెస్ట్ చూపారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు...

## మొదటి పేజీ తరువాయి..

ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోకుండా ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు వైద్యం కు ఉపయోగించిన వ్యర్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో తిరుగుతూ ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ రూంలో మందుల నిల్వలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ప్రాంతం నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. వైద్య పరిక్షల సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంత మందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. మందుల లభ్యత, ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు.

రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా డి.ఎం.హెచ్.వో. డా. రామారావు, డిప్యూటీ డి.ఎం.హెచ్.వో. డా. వేణు మాధవ్, వైద్యాధికారులు డా. సమీరా, డా. సురేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పీఎం శ్రీ స్కూళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది?..

**జాతీయ విద్యా విధానం అమలుకు ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు?..**

**స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, ఐసీటీ ల్యాబ్‌లు, సైన్స్-మ్యాథ్స్ కిట్లు వంటి మౌలిక సదుపాయాలను ఎలా అభివృద్ధి చేస్తున్నారు?..**

**విద్యార్థుల అభ్యాసన ఫలితాలు, పాఠశాలల మౌలిక సదుపాయాల పురోగతిని పర్యవేక్షించేందుకు ఎలాంటి వ్యవస్థ అమలులో ఉంది?**

**మలి విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త;



దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న పీఎం శ్రీ స్కూళ్ల అభివృద్ధి, పర్యవేక్షణ విధానంపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. సోమవారం ప్రారంభమైన మలి విడత బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ఆయన లేవనెత్తగా, కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.జాతీయ విద్యా విధానం–2020కు అనుగుణంగా పీఎం శ్రీ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కంప్యూటర్, ఐసీటీ ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబ్‌లు, క్రీడా సదుపాయాలు, వృత్తి విద్య, పారిశుద్ధ్య సదుపాయాలు వంటి 21 అంశాలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశాల్లో ఇప్పటివరకు సుమారు 91 శాతం అమలు సాధించినట్లు చెప్పారు.ఉపాధ్యాయులకు జిల్లా విద్యా శిక్షణ సంస్థలు ద్వారా శిక్షణ కార్యక్రమాలు పాఠశాలల్లో బోధన నాణ్యతను మెరుగుపరచేందుకు టీచర్ రిసోర్స్ మెటీరియల్ (టీఆర్ ఎం), టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం), సైన్స్–మ్యాథ్స్ కిట్లు, డిజిటల్ వనరులు అందిస్తున్నట్లు వివరించారు.పీఎం శ్రీ పాఠశాలల అమలును రాష్ట్రాలు రూపొందించే వార్షిక పనితీరు ప్రణాళిక మరియు బడ్జెట్ (ఏడబ్ల్యు!!బీ) ఆధారంగా పరిశీలించి, కేంద్ర స్థాయి ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు (పీఏ బీ) ఆమోదం తర్వాత నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రి తెలిపారు...ప్రబంధ్ పోర్టల్ ద్వారా వివరాలు..పాఠశాలల పనితీరు, నిధుల వినియోగాన్ని 'ప్రబంధ్' పోర్టల్ద్వారా పర్యవేక్షి స్తున్నట్లు చెప్పారు. అలాగే పాఠశాలల కార్యకలాపాలు, విద్యార్థుల పురోగతిని పీఎం శ్రీ ద్వారా నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు...పురోగతి పరిశీలన..ఇక స్కూల్ క్వాలిటీ అసెస్మెంట్ ఫ్రేమ్‌వర్క్ (ఎస్ క్యూఏఎఫ్), పరఖ్ సంస్థ ద్వారా విద్యార్థుల అభ్యాస ఫలితాలను అంచనా వేస్తూ పాఠశాలల పురోగతిని పర్యవేక్షిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# అర్హులైన బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలి...

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం వైద్య విభాగం,మార్చి9(ప్రభాతవార్త)

అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ పై జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించడం జరిగిందన్నారు. 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా వచ్చే క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సి.హెచ్.సి.లు నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కల్లూరు, మధిర, పెనుబల్లి, సత్తుపల్లి, వైరా ఏరియా ఆసుపత్రి నందు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వ్యాక్సినేషన్ అందిస్తున్నట్లు తెలి పారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువు తున్న బాలికల్లో 14వ సంవ త్సరం పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి వస్తున్న ఆడపిల్లలందరూ వారి తల్లిదండ్రులతో ఏదైనా సి.హెచ్.సి., జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి తప్పనిసరిగా హెచ్.పి.వి. వాక్సినేషన్ తీసుకునేలా మండల విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకునేటట్లు ఆదేశాలు జారీ చేయాలని డిఈఓను ఆదేశించారు.బాలికల తల్లిదండ్రుల ఆమోదంతోనే హెచ్.పీ.వి. టీకా వేస్తామని, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అనంతరం అరగంట పాటు పరిశీలించిన తర్వాత వారిని పంపడం జరుగుతుందని అన్నారు.మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్లకోమా ఎటువంటి లక్షణాలు లేకుండా కంటి చూపు ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని, కంటిపై ఎటువంటి ఒత్తిడి ఉన్న వెంటనే పరిశీలించి అవసరమైన చికిత్స తీసుకోవాలని అన్నారు.



గ్లకోమా పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవసరమైన ఐఈసి మెటీరియల్ తయారు చేసి ప్రతి గ్రామపంచాయతీ, అంగన్వాడి కేంద్రాలకు అందించాలని అదనపు కలెక్టర్ డిఎం అండ్ హెచ్ఓ నుఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ డ్రైవర్ కు పదేళ్లు జైలు శిక్ష

**కొత్తగూడెం లీగల్, మార్చి 9 ప్రభాతవార్త:**

త్రాగిన మైకంలో యాక్సిడెంట్ చేసి ఇద్దరు మృతికి కారణమైన అంబులెన్స్ డ్రైవర్ కు 10 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... భద్రాచలంకు చెందిన తోట వెంకటరమణ(57) 2020 జనవరి 1 వ తేదీన పాములేరు విహారయాత్రకు కుటుంబ సభ్యులతో వెళ్లి సాయంత్రం ఐదున్నరకు తిరిగి వస్తుండగా బూర్గంపాడు దాటిన తర్వాత పూల్లేరు వాగు వద్దకు వచ్చేసరికి తన చిన్న కూతురు తోట చంద్రకళ (28) నడుపుతున్న హోండా యాక్టివా ఏపీ 20 ఏఎన్ 3337 తన మనవరాలు వద్దే శ్రీ లాస్య (5)కు రోడ్డు పక్కన మోటార్ సైకిల్ ఆపి మఫ్లర్ కట్టుచున్నది. ఇంతలో ప్రభాస్ శంకర్ హాస్పిటల్ కి చెందిన అంబులెన్స్ టీఎస్28టీ5195 డ్రైవరు భద్రాచలం కు చెందిన ఆకుల దుర్గాప్రసాద్, కొంతమంది వ్యక్తులు బాగా మద్యం సేవించి ప్రమాద కరంగా నడుపుతూ వస్తూ ప్రజలకు ప్రాణహాని కలిగే విధంగా నడుపుతూ రోడ్డు ప్రక్కన నిలిపి ఉన్న తన కూతురు, తన మనవరాలు స్కూటీ తో కొంత దూరం పక్కనే ఉన్న చెట్టుకు ఢీ కొన్నాడు. వెంటనే పరిగెత్తు కెల్లి పరిశీలించగా గాయాలతో అక్కడికక్కడే తన చిన్న కూతురు, తన మనవరాలు మరణించారని, కొంతమంది స్థానికులు వారిని పట్టుకుని చూడగా డ్రైవరు మద్యం సేవించి , మద్యం మత్తులో ఉండి అంబులెన్స్ లో ఉన్న మరి కొంతమంది మమ్మల్ని చూసి పారిపోయారని అప్పటి బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్సై బి. బాలకృష్ణకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సర్కిల్ పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు పి.నవీన్ జి .సత్యనారాయణ లు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు .అంబులెన్స్ డ్రైవర్ ఆకుల దుర్గాప్రసాద్ పై నేరం రుజువు కాగా పది సంవత్సరముల కఠిన కారాగార శిక్ష , రూ .1,000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు .. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీ.వీ.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ . వీర బాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్ ) బూర్గంపాడు పీసీ మహమ్మద్ అక్రమ్ లు సహకరించారు.




# పింజరమడుగు పంచాయతీ గుమస్తా పోతుల సర్వయ్య మృతి

## నివాళులర్పించిన సర్పంచ్ భాష, ఉప సర్పంచ్ నాగభూషణం

**కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామపంచాయతీ గుమస్తా పోతుల సర్వయ్య (47) సోమవారం మృతి చెందారు.సర్వయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందారని కుటుంబీకులు,గ్రామ స్తులు తెలిపారు.సర్వయ్య మృతదేహంపై సర్పంచ్ గుగులోత్ భాష, ఉప సర్పంచ్ వింజం నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి గోపిక, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.సర్వయ్య మృతి తీరనిలోటని,వారి సేవలు మరువలేనివని కొనియా డారు.సర్వయ్య మృతి పట్ల తీవ్ర సంతా పాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు, పంచాయతీ సిబ్బంది మల్లెంపాటి వెంకటేశ్వర్లు, మంగీలాల్, వెంకన్న, మండల పరిధిలోని మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా ఫ్యాడ్లు పంపిణి చేయడం అభినందనీయం

**తల్లాడ, మార్చి 09, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్ధులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో పరీక్షా ఫ్యాడ్లు



పంపిణి చేయడం ఆనందంగా ఉందని పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పినపాక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్ధులకు పరీక్షా ఫ్యాడ్లను అందజేసిన అనంతరం మాట్లాడుతూ పేద విద్యార్ధుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన ఆశా ట్రస్ట్ ఆధ్వర్యంలో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అని కొనియాడారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా ఆందోళన చెందకుండా పరీక్షలు వ్రాసి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు శీలం శ్రీనివాసరెడ్డి, పులి వెంకటేశ్వర్లు, అనంతరాములు పాల్గొన్నారు.

**అన్నారుగూడెంలో...**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో పదవ తరగతి విద్యార్ధులకు పరీక్షా సామాగ్రిని ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మాజీ ఎంపిటిసి తుమ్మలపల్లి సత్యావతి, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీను, తాళ్ళ జోసెఫ్ చేతులమీదుగా అందజేశారు.

# అనుమానస్పద స్థితిలో ప్రభుత్వ టీచర్ మృతి

## భర్తే హత్య చేశాడంటూ బంధువుల ఆరోపణ...

**కొత్తగూడెం క్రైమ్, మార్చి 9 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న బి. కవిత అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ రైటర్ బస్తీ, గొల్లగూడెంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... సీతంపేట బంజర గ్రామానికి చెందిన భూక్యా కవిత కు, కొత్తగూడెం లో ఉంటున్న నాగేశ్వరరావు తో వివాహం జరిగింది. భార్యాభర్తలకు తరచూ కుటుంబ కలహాలు జరుగుతుండేవి, ఈ నేపథ్యంలోనే ఆదివారం సాయంత్రం కూడా భార్య భర్తలు గొడవ పడ్డారని తెలుస్తుంది. సుమారు రాత్రి 9 గంటల ప్రాంతంలో బస్తీలోకి అంబులెన్స్ ( 108) రావడంతో బస్తీ వాసులు ఒక్కసారిగా గుమికూడే సరికి నాగేశ్వరరావు తన భార్య ఉరివేసుకుందని అందుకే ఆసుపత్రికి తీసుకెళుతున్నాను అంటూ తన భార్యను అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కవిత మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కవిత భద్రాచలం జడ్పీ హెచ్ఎస్ లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలి గా విధిని నిర్వర్తిస్తుండగా ఆమె భర్త నాగేశ్వర రావు సైతం బుర్గంపాడ్ జీపీహెచ్ ఎస్ లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగ పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా కవితను తన భర్తనే హతమార్చాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అనుమతి లేకుండా ధర్నా నిర్వహించిన 43 మంది అరెస్ట్.

## ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి.

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**

అంబేద్కర్ భవన్ ఆవరణంలో వున్నెలుగుమట్ల భూ నిర్వాసితులను ధర్నా పేరిట రెచ్చగొట్టి ఎటువంటి అనుమతులు లేకుండా జిల్లా పరిషత్ సెంటర్లో మూడు గంటలపాటు రోడ్లపై బైఠాయించి ప్రయాణికులకు వాహనదారులను తీవ్ర అసౌకర్యం కలిగించి, విధి నిర్వహణలో వున్న పోలీసులు వారించిన వినకుండా, దౌర్జన్యంగా పోలీస్ విధులకు ఆటంకపరిచిన ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజు,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తో పాటు మొత్తం 43 మందిపై ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి తెలిపారు.ఈ కేసులోని 43 మందిలో ఖమ్మం జిల్లాతో ఎలాంటి సంబంధంలేని 33 మంది నిజామాబాద్, వనపర్తి, నల్గొండ, కామారెడ్డి, హన్మకొండ, హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాల నుండి వచ్చిన బయట వ్యక్తులు అంబేద్కర్ భవన్ ఆవరణంలో వున్న బాధితులను తప్పుదోవ పట్టించి, రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు. అదేవిదంగా కొంతమంది భూ నిర్వాసితులు విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీస్ సిబ్బందిపై దాడులు చేశారని, వీడియో ఫుటేజ్ పరిశీలించిన అనంతరం వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. భూ నిర్వాసితులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొంతమంది అనవసరంగా రెచ్చగొట్టే మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ గుర్రం

**తల్లాడ, మార్చి 09, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళల ద్వారా నిర్వహిస్తున్న పథకాన్ని ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మెనూ ప్రకారం అందేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా వండిన పదార్థాలను సర్పంచ్ రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.



# మట్టి ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీస్‌లు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 9 ప్రభాతవార్త:**

అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్‌లు పట్టుకున్నారు. అశ్వారావుపేట పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా వడ్డెరబజార్‌కు చెందిన వ్యక్తి మట్టిని ట్రాక్టర్‌లో వినాయకపురం నుండి అశ్వారావుపేట తరలిస్తుండగా పోలీస్‌లు పట్టుకున్నారు. అనంతరం పట్టుకున్న ట్రాక్టర్‌నురెవెన్యూ శాఖకు అప్పగించారు.




# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

## కేసు నమోదు చేసిన పోలీసులు

**కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి క్రాస్ రోడ్ సమీపంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.కామేపల్లి మండల పరిధిలోని ఊట్కూరు



గ్రామానికి చెందిన దుగ్గి సాయికుమార్ (22), తన స్నేహితుడు తాటి శ్రీరామ్ మోటార్ సైకిల్ పై కారేపల్లి క్రాస్ రోడ్ నుండి ఇంటికి వెళ్తుండగా ఎదురుగా మోటార్ సైకిల్ పై అదే గ్రామానికి చెందిన షేక్ అఖిల్ పాషా తన స్నేహితుడి మూతి సంపత్ తో కామేపల్లి క్రాస్ రోడ్డు వైపు కలిసి వెళ్తూ మోటార్ సైకిల్ ను అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి వారిని ఢీకొట్టాడు.దీంతో దుగ్గి సాయి కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో తాటి శ్రీరామ్,షేక్ అఖిల్ పాషా, మూతి సంపత్ గాయపడ్డారు. మృతి చెందిన సాయికుమార్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.గాయ పడిన వారిని కూడా చికిత్స నిమిత్తం తరలించారు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్ లో మృతుడు సాయికుమార్ తండ్రి ముత్తయ్య ఫిర్యాదు చేయగా ఈ ప్రమాదానికి కారకుడైన షేక్ అఖిల్ పాషా పై ఎస్సై పి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జెడ్ ఆదినారాయణ సోమవారం తెలిపారు.

# పశువుల అక్రమ రవాణా నిందితుని బైండోవర్

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 10;**

అశ్వాపురం మండల పరిధిలో పలు పశువుల అక్రమ రవాణా కేసులలో నిందితుడు గా ఉన్న హైదరాబాదుకు చెందిన మహమ్మద్ మోయిజ్ ఖురేషి అనే వ్యక్తిని సోమవారం అశ్వాపురం తహశీల్దార్ ఆకారపు మణిధర్ ఎదుట బైండోవర్ చేయడం జరిగింది. మళ్లీ పశువుల అక్రమ రవాణాకు పాల్పడకుండా ఐదు లక్షల రూపాయల పూచీ కత్తు తీసుకుని సంవత్సరం పాటు సత్ప్రవర్తన కలిగి ఉండేలా బైండోవర్ చేయడం జరిగింది. పశువుల అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి తెలిపారు.



# రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరు రైతు వేదిక నందు ఈనెల 11వ తేదీ న విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్పర్సన్ ఎన్వి వేణుగోపాల చారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో వినియోగదారుల విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుట , వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదలపై ఫిర్యాదులు రాతపూర్వకంగా చేయాలని తెలిపారు. అలాగే లోపాలు ఉన్న మీటర్లు మార్చుకొనుట నూతన సర్వీసుల మంజూరు, లోడ్ క్రమబద్దీకరణ సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్నా హెచ్ మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు సర్వీసు రద్దు మొదలకు వాటికి వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని ఆయన కోరారు. ఈ సదస్సు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఈనెల 11న విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్

**సారపాక ప్రభాతవార్త :** ఈ నెల 11వ తేదీన భద్రాచలం,బూర్గంపాడు, సారపాక విద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచినట్లు టీజీఎన్పీడీసీల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ వేణుగోపాల చారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మ్మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం మధ్యాహ్నం 1 గంట వరకు స్వీకరించబడునని అన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.




# దుమ్ముగూడెం మండల సర్పంచ్‌ల సంఘం ఎంపిక

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల సర్పంచ్ ల సంఘం నూతన కమిటీ ఎంపిక సోమవారం జరిగింది మండల పరిషత్ కార్యాలయం వద్ద దుమ్ముగూడెం మండల గ్రామ పంచాయతీ సర్పంచ్ ల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా మట్ట వెంకటేశ్వరరావు శ్యామల రవివర్మ ఉపాధ్యక్షురాలుగా సరియం రాజమ్మ సహాయ కార్యదర్శిగా వాగే ఖాదర్ బాబు కోశాధికారిగా ముర్రం విజయశ్రీ సహాయ కోశాధికారిగా కల్లూరి ఆదినారాయణ సోషల్ మీడియా ప్రతినిధిగా తుర్రం నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులు మిగతా సర్పంచ్ లు ఉంటారని ఆ సంఘం తెలిపింది.



# బీఈడీ కళాశాల ప్రిన్సిపల్‌గా భవాని

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :** బ. ´ ( దా చ ´ ల ం పట్టణంలోని బీఈడీ కళాశాలలో ప్రిన్సిపల్ గా పనిచేయుచున్న వీరు నాయక్ ను పరిపాలన సౌలభ్యం దృష్ట్యా తన విధుల నుండి సోమవారం రిలీవ్ చేసి మాతృ సంస్థకు పంపించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ప్రస్తుతం బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గా డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ భవానీకి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగిందని ఆయన అన్నారు.



# భద్రాచలం రామయ్య హుండీ ఆదాయం రూ.1.05 కోట్లు

**- వివరాలు వెల్లడించిన దేవస్థానం ఈవో దామోదర్ రావు**

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి



దేవస్థానంలో స్వామివారి హుండీల ద్వార సమకూరిన ఆదాయాన్ని సోమవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈ వో ) కే.దామోదర్ రావు పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లెక్కింపులో భక్తుల నుంచి మొత్తం రూ.1,05,94,090 నగదు రూపంలో ఆదాయం లభించింది. అదేవిధంగా భక్తులు సమర్పించిన బంగారం 80 గ్రాములు, వెండి 650 గ్రాములు లభించాయి. విదేశీ కరెన్సీ రూపంలో కూడా కానుకలు సమకూరగా... వాటిలో యూఎస్ డాలర్లు 91, కెనడా డాలర్లు 5, ఒమాన్ రియాల్స్ అర్ధ రియాల్, మలేషియా రింగెట్స్ 20, వియత్నాం డాంగ్స్ 5000, న్యూజిలాండ్ డాలర్లు 110, యూఏఈ దిర్హామ్స్ 5, మాల్దీవ్స్ రుఫియా 5 లభించాయి. గత హుండీ లెక్కింపు జనవరి 29,2026న నిర్వహించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.



# మహిళా కానిస్టేబుల్‌కు సన్మానం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ నాగజ్యోతిని దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ నాగజ్యోతి విధుల పట్ల అంకిత భావంతో పనిచేస్తూ సేవలు అందిస్తున్నారని కొనియాడారు అనంతరం పోలీస్ సిబ్బంది కి మిఠాయిలు పంచి నాగజ్యోతికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు




తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొని మహిళల గొప్పతనాన్ని సాధనలను వారి సేవలను కొనియాడారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** గ్యాస్ కంపెనీలు పెంచిన గ్యాస్ బండ ధర రూ.60 నుంచి రూ.11450వరకు పెంచి ప్రజలపై భారం వేయటాన్ని ప్రగతిశీల మహిళా సంఘం, సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా తీవ్రంగా ఖండిస్తూ సోమవారం నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా పిఒడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పిచ్చుల కల్పన మాట్లాడుతూ... ఇరాన్ , అమెరికా ఇజ్రాయిల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఒక సాకుగా చెప్పుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం తన కేమీపట్టనట్లు వ్యవహారించడం ప్రజావ్యతిరేకమని విమర్శించారు.ఇప్పటికైనా వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల అన్నిరకాల ధరలు




పెరుగుతాయని,ప్రజలు ఇబ్బంది పడతారని గుర్తు చేశారు. నిరసన కార్యక్రమంలో మహేశ్వరి, కుమారి, సుజాత, సరళ, శారద, శాంతక్క, ఫీర్దోజ్, బ్లెసీ, లక్షి ్మ ప్రసన్న, దమయంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణ వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది

**- సర్పంచ్ కుంజా కొండమ్మ**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ఘన వ్యర్థాల నిర్వహణ వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఘన వ్యర్థాలు గడ్డి ఆకులు పండ్లు కూరగాయల తొక్కలు జంతువుల వ్యర్థాలు వంటివి సరిగ్గా నిర్వహించకపోతే వాతావరణ కాలుష్యానికి దారితీస్తుందని అన్నారు. ఘన వ్యర్థాలను కంపోస్టు ఎరువుగా మార్చుకోవచ్చు అని అన్నారు. ఘన వ్యర్థాల నుండి బయోగ్యాస్ ఉత్పత్తి చేయవచ్చని తెలిపారు. కృత్తిక జీవుల సహాయంతో ఘన వ్యర్థాలను వర్మీ కంపోస్టింగ్ గా మార్చవచ్చని అన్నారు. ఘన వ్యర్థాలను సురక్షి తంగా బూడిదగా మార్చవచ్చని అన్నారు ఇలా చేయడం వలన పర్యావరణం కాలుష్యం తగ్గుతుందని నేల సారం పెరుగుతుందని శక్తి ఉత్పత్తి సహాయపడుతుందని వ్యర్థాల నిర్వహణ ఖర్చు తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉప సర్పంచ్ కృష్ణ వేణి,వార్డు సభ్యులు సుశీల, వెంకటరమణ, రాజ, శ్రీను, గ్రామస్తులు దుర్గా ప్రసాద్, నాగేశ్వరరావు,సత్తి రెడ్డి, సతీష్ యాదవ్, ఝాన్సీ,బులి,ఐటీసీ అనుబంధ సంస్థ ఎం ఎస్ కె ప్రతినిధులు పాల్గొన్నారు.



# గిరిజనులకు మ్యూజియం ద్వారా ఉపాధి అందించాలి

**భద్రాచలం ప్రభాతవార్త :** గిరిజన మ్యూజియంలో పొందుపరిచిన వివిధ కళాఖండాలు తయారుచేసి మ్యూజియం తిలకించడానికి వచ్చే పర్యాటకులకు వాటి చరిత్ర మరియు గిరిజనుల ఉపయోగించిన విధివిధానాలు తెలియజేసి అమ్మకాలు జరిపితే గిరిజనులకు ఉపాధి అవకాశాలు లభించడమే కాక జీవనోపాధి పెంపొందించుకోవడానికి కృషి చేసిన వారం అవుతామని లాల్ బహదూర్ శాస్త్రి న్యూఢిల్లీ నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీరామ్ తరణి కంత్రీ సంబంధిత అధికారులకు తెలిపారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా మ్యూజియం తిలకించడానికి వచ్చిన సందర్భంగా గిరిజన సంప్రదాయ ప్రకారము ఐటిడిఏ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలను తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లకు సంబంధించిన ప్రతి వస్తువు మ్యూజియంలో పొందుపరచడం చాలా బాగున్నాయని అన్నారు. మ్యూజియంలో ప్రతి గదికి కలలకు సంబంధించిన వీడియో చిత్రీకరణ తీసి వీడియో షూట్ ద్వారా ప్రదర్శిస్తే పర్యాటకులకు గిరిజనుల యొక్క చరిత్ర త్వరగా అవగతం అవుతుందని అన్నారు. ఆదివాసి గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు చాలా రుచిగా ఉన్నాయని, మహిళలకు మరింత ఆదాయం చేకూరాలంటే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు



ప్రభుత్వ రంగ సంస్థలలో అమ్మకాలు జరిగేల సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. గిరిజనుల సంక్షేమం కొరకు ఏర్పాటుచేసిన ఐటీడీఏ కార్యాలయంలో ఎన్ని విభాగాలు ఉన్నాయి గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రతి విభాగము యొక్క జాబ్ చార్ట్ రూపొందించి తనకు పంపించాలని అన్నారు. గిరిజనుల సంక్షేమం కొరకు విశేష కృషి చేస్తున్న ఐటీడీఏ పీవో బి రాహుల్ను ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అనంతరం మ్యూజియం లోకి సంబంధించిన మెమెంటో మరియు గిరిజన మహిళలు తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్లను డైరెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ,సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, లైజన్ ఆఫీసర్ మహేష్, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, మేనేజర్ ఆదినారాయణ మ్యూజియం నిర్వాహకులు, వీరాస్వామి, మాధవి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన బాలికలకు హెచ్‌పివి వ్యాక్సినేషన్ అందించాలి...

– అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

– మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు

– హెచ్.పి.వి. వ్యాక్సినేషన్‌పై సూచనలు జారీ చేసిన అదనపు కలెక్టర్



ఖమ్మం వైద్య విభాగం,మార్చి9(ప్రభాతవార్త):

అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ పై జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించడం జరిగిందన్నారు. 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా వచ్చే క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సి.హెచ్.సి. లు నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కల్లూరు, మధిర, పెనుబల్లి, సత్తుపల్లి, వైరా ఏరియా ఆసుపత్రి నందు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వ్యాక్సినేషన్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువు తున్న బాలికల్లో 14వ సంవత్సరం పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి వస్తున్న ఆడపిల్లలందరూ వారి తల్లిదండ్రులతో ఏదైనా సి.హెచ్.సి., జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి తప్పనిసరిగా హెచ్.పి.వి. వాక్సినేషన్ తీసుకునేలా మండల విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకునేటట్లు ఆదేశాలు జారీ చేయాలని డిఈఓను ఆదేశించారు.బాలికల తల్లిదండ్రుల ఆమోదంతోనే హెచ్.పీ.వి. టీకా వేస్తామని, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అనంతరం అరగంట పాటు పరిశీలించిన తర్వాత వారిని పంపడం జరుగుతుందని అన్నారు.ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని, జిల్లా వ్యాప్తంగా 11 వేల 460 మంది బాలికలు 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు మధ్య ఉండవచ్చని అంచనా ఉందని, వీరందరికీ వ్యాక్సినేషన్ అందించాలని తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్లకోమా ఎటువంటి లక్షణాలు లేకుండా కంటి చూపు ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని, కంటిపై ఎటువంటి ఒత్తిడి ఉన్న వెంటనే పరిశీలించి అవసరమైన చికిత్స తీసుకోవాలని అన్నారు. గ్లకోమా పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవసరమైన ఐఈసి మెటీరియల్ తయారు చేసి ప్రతి గ్రామపంచాయతీ, అంగన్వాడి కేంద్రాలకు అందించాలని అదనపు కలెక్టర్ డిఎం అండ్ హెచ్ఓ నుఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## సమీక్షా సమావేశానికి హాజరుకాని అధికారులు, ఉద్యోగులపై ఆగ్రహం

– విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

– ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో అందరి భాగస్వామ్యం అవసరం

– వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 9:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక" ప్రత్యేక కార్యక్రమంపై మండల కేంద్రంలో సోమవారం పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరయ్యారు. పథకం గురించి ఆయన మాట్లాడుతూ ముందుగా సమీక్షా సమావేశానికి గైర్హాజరైన పలు శాఖల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచుల గురించి ఇన్చార్జి ఎంపీడిఓ తాళ్లూరి రవిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేగాక నేరుగా సమావేశానికి ఎంతమంది గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచులు హాజరయ్యారు అని గమనించేందుకు ప్రత్యేకంగా పరిచయం చేసుకున్నారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించడంతో పాటు వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ విషయంలో సర్పంచులతో పాటు ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శుల బాధ్యత కీలకంగా ఉంటుందనే విషయాన్ని గుర్తించాలని కోరారు. క్షేత్రస్థాయిలో విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సమీక్షా సమావేశానికి హాజరుకాని అధికారులు, కార్యదర్శులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలని, ఊరు బాగుపడితే మీకే మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక గొప్ప కార్యక్రమం అని, అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొదటి విడత మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని, రెండవ దశలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. వ్యవసాయం, వైద్యం, విద్య వంటి అన్ని రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. డ్వాక్రా మహిళల కోసం ప్రతి గ్రామపంచాయతీలో ప్రభుత్వం గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని, వీలైనంత త్వరగా భవనాల నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని సూచించారు. అనంతరం 68 మంది లబ్ధిదారులకు సుమారు 69 లక్షల విలువ కలిగిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రేమ్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో తాళ్లూరి రవి, జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, ఎంపీఓ తులసీరామ్, వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్, ఎంఈఓ జుంకీలాల్, ఈజీఎస్ ఏపిఓ రామారావు పలు శాఖల అధికారులు, ఉద్యోగులతో పాటు సర్పంచులు, పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

– కె రేగుబల్లి 2 ఆశ్రమ పాఠశాల ముందు ధర్నా

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని కె రేగుబల్లి 2 ఆశ్రమ పాఠశాలలో గత కొన్ని రోజుల క్రితం 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది పాఠశాల సిబ్బంది వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడినట్లు విద్యార్థిని కుటుంబ సభ్యులు ఆరోపించారు ఇదిలా ఉండగా ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నడికుడి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు ఆశ్రమ పాఠశాల ముందు సోమవారం బైఠాయించి ధర్నా నిర్వహించారు.

**– విచారణ చేపట్టిన అధికారులు**

ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటనపై ఐటిడిఏ అధికారులు విచారణ చేపట్టారు ఏ టి డి ఓ భారతి ఆశ్రమ పాఠశాలలో సోమవారం విచారణ చేపట్టారు ఈ సందర్భంగా పలువురు తోటి విద్యార్థులను సంఘటన జరిగిన విషయంపై అడిగి తెలుసుకున్నారు అలాగే సిబ్బందితో కూడా మాట్లాడారు పూర్తి నివేదికను ఐటిడిఏ అధికారులకు అందజేస్తానని ఆమె తెలిపారు ఇదిలా ఉండగా ఆశ్రమ పాఠశాల హెచ్ఎం కు ఉన్నతాధికారులు షోకాస్ నోటీస్ ను జారీ చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాలలోని మహిళలందరినీ భద్రాచలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం చేశారు. భాగంగా కార్యక్రమంలో స్వప్న సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,సరోజిని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు, రమాదేవి ఎంఈఓ భద్రాచలం,డా.వాసవి డెంటిస్ట్, బొంతు రమణ 3 వ వార్డు నెంబర్, వరలక్ష్మి డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్,రమాదేవి రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి లను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- రెండు రోజుల వ్యవధిలోనే తీర్మానాలు సమర్పించాలి

- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశం

- "వార్త" కథనానికి స్పందన

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 9:



మండలంలోని పలు గ్రామపంచాయతీలకు విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ 61.39 లక్షలను అభివృద్ధి పనుల కోసం సద్వినియోగం చేసుకోవాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సర్పంచులను కోరారు. "ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా సోమవారం అధికారులు, ప్రజా ప్రతినిధులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతేగాక 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, తీర్మానాల మంజూరులో జాప్యంపై గత నెల 27వ తేదీన ప్రచురితమైన "వార్త" దినపత్రిక కథనం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, అభివృద్ధి, సంక్షేమం విషయంలో అర్హులు అందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెండు రోజుల వ్యవధిలోనే పనులకు సంబంధించిన తీర్మానాలను ఆయా గ్రామ పంచాయతీల నుంచి తీసుకోవడంతో పాటు పనులను తక్షణమే ప్రారంభించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి...

– తొలిఅడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షల సంసిద్ధతపై అవగాహన కార్యక్రమం

– విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్కేల్లు, పెన్సిల్లు, పెన్నులు పంపిణి

అన్నపురెడ్డిపల్లి,మార్చి 09,ప్రభాతవార్త:

తొలిఅడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండలంలోని పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల సంసిద్ధతపై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ సమక్షంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల,కస్తూర్బా పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు కలుగు పరీక్షల భయాన్ని ప్రారదోళీ.మానసికంగా,శారీరకంగా ఎలా సిద్ధం కావాలో అవగాహన కార్యక్రమంలో వివరించారు.ప్రముఖ సైకాలిజిస్ట్ సుప్రియ మాట్లాడుతూ ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవోచ్చని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లను ఒక నెల రోజుల పాటు పక్కన పెట్టాలని సూచించారు.మోటివేషనల్ స్పీకర్ సునీత మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని. ఆ దిశగా పయణించాలన్నారు.పదో తరగతి అనంతరం అభ్యసించగల పలు విద్య కోర్సులు వివరాలను తెలియజేశారు.287 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు,స్కెల్లు,పెన్సిల్లు,పెన్నులను అందజేశారు.ఈ కార్యక్రమంలో తొలిఅడుగు ఫౌండేషన్ సభ్యులు సౌజన్య, స్వాతి,గోపాల్, లాలయ్య,ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ మహదేవన్, గాయం వెంకటేశ్వర్లు, సాంఘిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, సుధాకర్, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య, కేజీబీవీ పాఠశాల సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,సిఆర్పిలు శిరీష, నాగమణి, తదితరులు ఉన్నారు.



# సమన్వయంతో పని చేస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యం...

**- విధి నిర్వహణలో నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి**

**- ఎల్‌బీఎస్ఎన్ఏఏ డైరెక్టర్ శ్రీరామ్ తరణికాంతి**





కొత్తగూడెం, మార్చి 9 ప్రభాతవార్త:

జిల్లాలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్‌బీఎస్ఎన్ఏఏ) డైరెక్టర్ శ్రీరామ్ తరణికాంతి తెలిపారు. సోమవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనను ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మొక్కను అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ తరణికాంతి మాట్లాడుతూ... జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల నుండి సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా మొత్తం జనాభా, జననాల రేటు, ప్రజల సగటు జీవనకాలం, వ్యవసాయ భూముల విస్తీర్ణం, రహదారుల పొడవు, అటవీ ప్రాంతాల శాతం, సాగునీటి వనరులు, అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య, డీఆర్‌డీఏ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి సమాచారం సేకరించారు.ప్రతి ప్రభుత్వ అధికారి తన బాధ్యతల నిర్వహణలో నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు. అధికారులు తమ శాఖల పనితీరుకు మాత్రమే పరిమితం కాకుండా ఇతర శాఖల కార్యక్రమాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి శాఖకు మరో శాఖతో అనుబంధం ఉండే పరిస్థితి ఉంటుందని, అన్ని శాఖల సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి శాఖ అధికారి ఇతర శాఖలకు సంబంధించిన కనీసం ఐదు ముఖ్య అంశాలను నమోదు చేసుకోవాలని, అలాగే ఇతర శాఖల అభివృద్ధికి దోహదపడే రెండు సూచనలను కూడా నమోదు చేసి వాటి అమలుకు కృషి చేయాలని సూచించారు. ఈ విధంగా అధికారులు సమన్వయంతో పనిచేస్తే రాబోయే ఏడాది కాలంలో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.అధికారులు తమ సేవలోకి రాకముందు సాధారణ పౌరులుగా ఎదుర్కొన్న సమస్యలను గుర్తుచేసుకుని, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపే విధంగా పనిచేయాలని సూచించారు. ప్రతి అధికారి తన విధి నిర్వహణలో 70 శాతం సమయాన్ని కార్యాలయ పనులకు కేటాయిస్తూ, మిగిలిన 30 శాతం సమయాన్ని అభివృద్ధి కార్యక్రమాలపై ఆలోచించేందుకు వినియోగించాలని తెలిపారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని, తడి చెత్త - పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి 20 కిలోమీటర్లకు ఒక ప్రజా మరుగుదొడ్డి ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అలాగే రవాణా శాఖ పరిధిలో వాహనాలకు తగిన పార్కింగ్ సదుపాయాలు ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన ఇంటిని ఎలా శుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తాడో అదే విధంగా ప్రభుత్వ భవనాల నిర్వహణపై కూడా శ్రద్ధ చూపాలని సూచించారు. దీంతో భవనాల మరమ్మతుల ఖర్చులు తగ్గడంతో పాటు వాటి ఆయుష్షు పెరుగుతుందని తెలిపారు. జిల్లా జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ జనగణన లెక్కల ప్రకారం విద్యార్థులు, చిన్నపిల్లలు, కార్మికులు ఎంత శాతం ఉన్నారో పరిశీలించాలని, మిగిలిన వారు ఎక్కడ ఉన్నారు, వారు ఏం చేస్తున్నారు అన్న విషయాలను గుర్తించి వారిని అభివృద్ధి ప్రక్రియలో భాగస్వామ్యం చేసే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న వ్యవసాయ భూములకు అనుగుణంగా చెరువులు, కాలువలు, ఫామ్ పాండ్‌లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట కొత్త నీటి వనరుల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి జిల్లా అధికారిని ఒక మండలానికి నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఆయా మండలాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా ఈ అధికారులు పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. పారిశుద్ధం, గ్రామాభివృద్ధి, మౌలిక వసతులు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి పలు రంగాల్లో కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ శ్రీరామ్ తరణికాంతి ని సన్మానించారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

**- ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం, మార్చి 9 ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిరక్ష ్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

– ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు...

1. అశ్వాపురం మండలం వేములూరు గ్రామానికి చెందిన కొమరం నాగమణి తనకు ఇంటి స్థలం ఉన్నప్పటికీ ఇల్లు లేదని, ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తనకు ఇల్లు ఉన్నట్లు చూపించారని పేర్కొన్నారు. అందువల్ల తన పరిస్థితిని పరిగణలోకి తీసుకుని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. 2. ఇల్లందు మండలం రొంపేడు గ్రామానికి చెందిన సుశీల తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనలో భాగంగా గృహజ్యోతి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి లబ్ధి అందలేదని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించగా “నాట్ అప్లైడ్”గా చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం ఇల్లందు ఎంపీడీవోకు కలెక్టర్ ఎండార్స్ చేశారు. 3. బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన మాదాబత్తుల రమణ ఇంటర్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసి 77 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్నానని, కుటుంబ పోషణ భారంగా మారిందని తెలిపారు. జీవనోపాధి కోసం దివ్యాంగుల స్కూటీ మంజూరు చేయాలని కోరగా, దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. 4. పాల్వంచకు చెందిన కోలా శ్రీను తన కుమారుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ 13-02-2026న అనారోగ్యంతో మరణించాడని తెలిపారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులుగా కుటుంబ పోషణ భారంగా మారిందని, తన కుమారుడికి సంబంధించిన బకాయి వేతనాలు తమకు అందించడంతో పాటు తమపై ఆధారపడిన కుమార్తెకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిపై తగు చర్యల కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి కలెక్టర్ ఎండార్స్ చేశారు. 5. బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన బిటియా ఏసు తన తండ్రి అనారోగ్య కారణాలతో 2021లో మరణించారని, ఆ సమయంలో మరణ ధ్రువీకరణ పత్రం పొందలేకపోయామని తెలిపారు. ఇటీవల మరణ ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ సమస్య ఎదురవుతోందని పేర్కొన్నారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.




# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన ఇంటర్మీడియట్ పరీక్షలు

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు...**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 9 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా కొనసాగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం నిర్వహించిన ఫిజిక్స్ పేపర్-1, ఎకనామిక్స్ పేపర్-1 పరీక్షలకు జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు జనరల్, వొకేషనల్ విభాగాలకు కలిపి మొత్తం 9,964 మంది విద్యార్థులు కేటాయించబడగా, అందులో 9,105 మంది విద్యార్థులు హాజరయ్యారు, 859 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు అని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు, తదుపరి రోజు పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తిచేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు వెల్లడించారు.

# మూకమామిడి ఏకలవ్య పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

ములకలపల్లి మార్చి 9 ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ములకలపల్లి మండలంలోని ములకలపల్లి కేజీబీవీ పాఠశాల మరియు ముకమామిడి గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ శుభ్రత, విద్యార్థుల గదుల పరిశుభ్రత, వంటశాల, మంచినీటి ప్లాంట్ వంటి అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచనలు చేశారు.ఈ సందర్భంగా ముకమామిడి గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పాఠశాలకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చూడటానికి పాఠశాలకు వచ్చినప్పుడు బయట ఎండలో లేదా వర్షంలో నిలబడాల్సి వస్తోందని తెలిపారు. అందువల్ల పాఠశాల ముందు తల్లిదండ్రుల కోసం వెయిటింగ్ హాల్ షెడ్లు మరియు వేచి ఉండే గదులు నిర్మించాలని కోరారు.అలాగే పాఠశాల వ్యర్థాలు మరియు హాస్టల్‌లో ఉపయోగించిన మురికినీటిని సమీపంలోని రైతుల పంట పొలాలకు వెళ్లే కాలువలో వదులుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల గ్రామ ప్రజలు మరియు రైతులు దుర్వాసనతో పాటు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కలెక్టర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల ఎంపీడీవో రామారావు, మండల విద్యాధికారి జి. సత్యనారాయణ, ఎంపీవో రమేష్ బాబు, మండల ఎమ్మార్వో భాగ్యలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కేజీబీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలి

**బోనకల్, ప్రభాతవార్త:** కేజీబీవీ యు ఆర్ ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ ఇవ్వాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం కేజీబీవీ ఉపాధ్యాయులు డిమాండ్స్ తో కూడిన ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ మాట్లాడుతూ కేజీబీవీ ఎస్ఓ లకు ప్రిన్సిపల్ బేసిక్ పే ఇవ్వాలని, పిజిసిఆర్టి లకు జేఎల్ బేసిక్ పై ఇవ్వాలని, సిఆర్టిలు, సిఆర్పి లకు స్కూల్ అసిస్టెంట్ బేసిక్ పై ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు 29 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, బేసిక్ పే వేతనాల అమలు కోరుకు పిఏబిలో బడ్జెట్ కేటాయింపు చేయాలని కేర్ టేకర్స్ ను నియమించాలని, ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు చిన్న రంగారావు, సిఆర్పిల సంఘం రాష్ట్ర నాయకులు మహబూబ్ పాషా, కేజీబీఎస్ఓ ఇస్లావత్ సక్కుబాయి, టీఎస్ యుటిఎఫ్ మండల కోశాధికారి పి .నరసింహారావు, మండల ఉపాధ్యక్షులుపి. గోపాలరావు, కేజీబివి కన్వీనర్ పి. రాణి, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, హరికృష్ణ, రేఖం శ్రీనివాసరావు,కేజీబీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలి కేజీబీవీ యు ఆర్ ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ ఇవ్వాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం కేజీబీవీ ఉపాధ్యాయులు డిమాండ్స్ తో కూడిన ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ మాట్లాడుతూ కేజీబీవీ ఎస్ఓ లకు ప్రిన్సిపల్ బేసిక్ పే ఇవ్వాలని, పిజిసిఆర్టి లకు జేఎల్ బేసిక్ పై ఇవ్వాలని, సిఆర్టిలు, సిఆర్పి లకు స్కూల్ అసిస్టెంట్ బేసిక్ పై ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు 29 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, బేసిక్ పే వేతనాల అమలు కోరుకు పిఏబిలో బడ్జెట్ కేటాయింపు చేయాలని కేర్ టేకర్స్ ను నియమించాలని, ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు చిన్న రంగారావు, సిఆర్పిల సంఘం రాష్ట్ర నాయకులు మహబూబ్ పాషా, కేజీబీఎస్ఓ ఇస్లావత్ సక్కుబాయి, టీఎస్ యుటిఎఫ్ మండల కోశాధికారి పి .నరసింహారావు,



మండల ఉపాధ్యక్షులుపి. గోపాలరావు, కేజీబివి కన్వీనర్ పి. రాణి, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, హరికృష్ణ, రేఖం శ్రీనివాసరావు,కేజీబీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలి కేజీబీవీ యు ఆర్ ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ ఇవ్వాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం కేజీబీవీ ఉపాధ్యాయులు డిమాండ్స్ తో కూడిన ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ మాట్లాడుతూ కేజీబీవీ ఎస్ఓ లకు ప్రిన్సిపల్ బేసిక్ పే ఇవ్వాలని, పిజిసిఆర్టి లకు జేఎల్ బేసిక్ పై ఇవ్వాలని, సిఆర్టిలు, సిఆర్పి లకు స్కూల్ అసిస్టెంట్ బేసిక్ పై ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు 29 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, బేసిక్ పే వేతనాల అమలు కోరుకు పిఏబిలో బడ్జెట్ కేటాయింపు చేయాలని కేర్ టేకర్స్ ను నియమించాలని, ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు చిన్న రంగారావు, సిఆర్పిల సంఘం రాష్ట్ర నాయకులు మహబూబ్ పాషా, సీసీఓ మల్లికార్జున్ ,కేజీబీఎస్ఓ ఇస్లావత్ సక్కుబాయి, టీఎస్ యుటిఎఫ్ మండల కోశాధికారి పి .నరసింహారావు, మండల ఉపాధ్యక్షులుపి. గోపాలరావు, కేజీబివి కన్వీనర్ పి. రాణి, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, హరికృష్ణ, రేఖం శ్రీనివాసరావు, .టి మేరీ రాణి .పి. లావణ్య డి. చంద్రకళ .బి.. నిర్మల .వి. రత్నకుమారి కె.మరియమ్మ సుధారాణి డి.. సుజా.యం. విజయ కుమారి, ఝాన్సీ యం. మానస తదితరులు పాల్గొన్నారు.




## ఆత్మ పథకం కింద రైతులకు శిక్షణా కార్యక్రమం

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముట్టుకుంట్ల గ్రామ రైతు వేదికలో సోమవారం ఆత్మ పథకం కింద రైతులకు శిక్షణ కార్యక్రమం



నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ కర్నాటి కోటేశ్వర రావు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు. మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర మాట్లాడుతూ రైతులు విచ్చలవిడిగా యూరియా వినియోగించటం వలన భూమి నీరు మరియు వాతావరణం కాలుష్యం అయిందని రైతులు యూరియాని తగ్గించాలని కోరారు. వివిధ పంటలో ఎరువులు ఎప్పుడు వేసుకోవాలి ఎంత మోతాదులో వేసుకోవాలి, నానో యూరియా మరియు నానో డి ఏ పి వల్ల ఉపయోగాలు మరియు అధిక సాంద్రత పత్తి వల్ల ఉపయోగాలు మరియు నిషేధిత ప్రత్తి గురించి వివరించారు. . గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పంటలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అధిక దిగుబడిన సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో కంపెనీ వారు డ్రోన్లు ఎలా ఉపయోగించాలని డెమో వేసి చూపించడం జరిగింది. జిల్లా టీజీ రెడ్కో మేనేజర్ అజయ్ కుమార్ పీఎం కుసుమ్ పథకం కింద బోనకల్ మండలంలో 22 గ్రామాలు ఎంపిక చేశారని ఆ గ్రామాలలో సుమారు ఆరు లక్షల రూపాయలు విలువైన సోలార్ పంప్ సెట్ లను ఉచితంగా రైతులకు ప్రభుత్వ ఇస్తుందని రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు పాపారావు, నల్లమోతు సత్యనారాయణ, ఏఈవో త్రివేణి, ఇఫ్కో మేనేజర్ నాగార్జున మరియు రైతులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు....

– హాజరైన జిఎం, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్..

**సత్తుపల్లి మార్చి 9 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు సత్తుపల్లి మున్సిపాలిటీ లోని సింగరేణి పీవీ సెంటినరికాలనీలో సింగరేణి సేవా సమితి, సింగరేణి వైఫ్ల అసోసియేషన్ సంయుక్తఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ హాజరై మహిళలు పురుషులతో పాటుగా సమానంగా నేటి సమాజంలో కొనసాగాలని ఆకాంక్షించారు. సింగరేణి కార్మికుల ద్వారానే తొలిత డెన్మార్క్, న్యూయార్క్, తదితర దేశాల్లో ఉద్యమాలు ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా జిఎం గుర్తు చేశారు. గతంలో పని గంటల సైతం ఎక్కువ ఉండేయని సింగరేణి వారు చేసిన ఉద్యమాల వల్ల పని గంటలు యాజమాన్యాలు తగ్గించాయని ఈ సందర్భంగా జిఎం శ్రీనివాస్ గుర్తు చేశారు. సింగరేణి సేవా సమితి ద్వారా సత్తుపల్లి ఏరియాలోని పలు గ్రామాల్లోని మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కుట్టు మిషన్లు, తదితర వాటిల్లో శిక్షణలు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన మహిళ నారీమణులకు ఈ సందర్భంగా లక్ష్మీ



శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమలపాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, నేటి సమాజంలో మహిళలు పురుషులతో దీటుగా రాణించాలని, సమాజంలో వారికి పురుషులతో పాటుగా గౌరవం మర్యాదలు అందించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. అనంతరం ఈ సందర్భంగా పలువురు మహిళలను శాలువాలతో సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు చింతల లక్ష్మీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎండి రెహనా కమల్ పాష, బొంతు సుమలత వేణులు సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కిష్టారం పిఓ సునీల్ వర్మ, కిష్టారం సర్పంచి నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు, 13 వార్డు కౌన్సిలర్ ఉప్పు నాగమణి, ఐఎన్టియుసి, ఏఐటియుసి, ప్రతినిధులు నవ్య కోటేశ్వరరావు, శ్రీవాణి సూర్యప్రకాష్, పలువురు మహిళలు హాజరయ్యారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

– పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 9 :** అర్హులైన నిరుపేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను పేదలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కోరారు. మండల పరిధిలోని సాయిరాం తండా గ్రామపంచాయతీ, వెంగన్నపాలెం గ్రామపంచాయతీలో బానోతు రుక్మిణి, నాగమణి లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో వసతి సౌకర్యాల గురించి తక్షణ చర్యల కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రధానమైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడంతోపాటు నిరంతర కార్యక్రమాంగా కొనసాగించడం జరుగుతుందని, నిరుపేద





కుటుంబాలకు ఇది ఎంతగానో ఉపయోగకరమని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, సర్పంచ్ బానోతు సుమలత, ఉప సర్పంచ్ సిరంశెట్టి చిన్న సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, గోపు రామకృష్ణ, దుద్దుకూరి సుమంత్, మహిళా నాయకురాలు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ పీహెచ్‌సీలో ప్రత్యేక వైద్య శిబిరం

– 265 మందికి వైద్య సేవలు

**ముదిగొండ ప్రభాతవార్త, మార్చి 9:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా సోమవారం ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రసూతి మరియు గైనకాలజీ, పిల్లల వైద్యం, నేత్రవైద్యం, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ మరియు దంత వైద్యం విభాగాలకు చెందిన ఆరుగురు నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు.శిబిరానికి గ్రామ పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు. మొత్తం 265 మంది రోగులు ఈ శిబిరంలో వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స పొందారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ సర్పంచ్ కట్టకూరి ఉపేందర్, ఉప సర్పంచ్ చెరుకూరి పార్వతి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.ఈ విషయాన్ని ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీనియర్ వైద్యాధికారి జాలాది నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.



# సత్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం...

**కొత్తగూడెం టౌన్, మార్చి 9 ప్రభాతవార్త:**

సత్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 28వ డివిజన్ కార్పొరేటర్ జెల్లీ శ్రీలక్ష్మి, ఎలక్ట్రికల్ ఏఈ సునీతలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి కార్పొరేటర్ జెల్లి శ్రీలక్ష్మి మాట్లాడుతూ... మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా ముందుకు కొనసాగుతున్నారని, ప్రభుత్వాలు కూడా వారికి చేయూతనిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలను కల్పిస్తున్నాయని, స్త్రీ అంటే ప్రేమకు ప్రతిరూపమని, సహనానికి నిదర్శనమని, అలాగే కుటుంబానికి ఆధారమని వారు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ఏఈ సునీత మాట్లాడుతూ... మహిళలు కుటుంబానికి ఎన్నో సేవలు అందిస్తారని కానీ వారు చేసిన సేవలకు గుర్తింపు కొందరికే లభిస్తుందని వారు చేసిన పనికి ప్రోత్సాహాన్ని కుటుంబ సభ్యులు అందించినట్లయితే మరింత ఉత్సాహంగా బాధ్యతగా పనిచేస్తారని వారు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మికి ఏఈ సునీతకు సంస్థ కోశాధికారి పొన్నెకంటి



జయకుమారికి అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు, డివిజన్ స్థానిక మహిళలకు శాలువా కప్పి బొకే ఇచ్చి ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి పంపిణీ చేయడం జరిగినది. అదేవిధంగా 28వ డివిజన్ కార్పొరేటర్ జెల్లీ శ్రీలక్ష్మి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హరి, 28వ డివిజన్ అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి, మెర్సీ, నాగమణి, సౌజన్య, ఆశా కార్యకర్త దేవి, స్థానిక డివిజన్ నాయకులు సందీప్ యాదవ్, ఆనంద్, విజయ్, సురేష్, మహిళా నాయకురాళ్లు కుమారి, సులోచన, సరస్వతి, ఆశ తదితరులు పాల్గొన్నారు.





# యస్ అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం

**కొత్తగూడెం, మార్చి 9 ప్రభాతవార్త:**

స్థానిక యస్ పి.సి. ట్రైనింగ్ సెంటర్ లో సోమవారం నుండి 33 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరుగు 40వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ అండ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం. డి జాకీర్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరుగుతుందని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరుగుతుందని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి



ప్రాణాలను కాపాడవచ్చునని, మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు.

# కేటీపీఎస్ 5, 6 దశలలో జాతీయ భద్రతా దినోత్సవం...

**పాల్వంచ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త:**

ఈ నెల 4వ తారీకు నుంచి 10 వ తారీకు వరకు జరుగుచున్న 55 వ జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా సోమవారం కేటీపీఎస్ 5, 6 దశలలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు ఆధ్వర్యంలో కర్మాగార సేఫ్టీ విభాగం కర్మాగారంలో జాతీయ భద్రతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్మికులకు భద్రత పై అవగాహన కల్పించటం జరిగినది. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ వెంకన్న, ముఖ్య అతిధిగా చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు, విశిష్ట అతిధిగా చీఫ్ ఇంజనీర్ పార్వతి, సేఫ్టీ




కమిటీ ఛైర్మన్ శివరాం రెడ్డి , ఎస్ఈలు సత్యనారాయణ, ధర్మారావు, రామారావు, ఇంచార్జి ఎస్ఈ లు సివిల్ వెంకటేశ్వర్లు, సిహెచ్పి సునీల్, సేఫ్టీ డిఈ సమ్మయ్య , చంద్రశేఖర్, ఏడిఈ లు నాగయ్య, వెంకటేశ్వర్లు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఈ లు మహేష్, నాగరాజు, రజిని, భద్రతా విభాగపు కార్మికులు, ఆర్టిసన్ లు పాల్గొన్నారు.

# పాల్వంచలో మార్చి 13, 14 తేదీల్లో సిపిఐ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతులు

- ప్రారంభించనున్న రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- శిక్షణకు తరలిరానున్న మేధావులు, జాతీయ, రాష్ట్ర స్థాయి సిపిఐ నాయకులు
- ప్రజా ప్రతినిధుల బాధ్యతలపై మేధావులు, ప్రొఫెసర్లుతో మేధోమథనం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం, మార్చి 9 ప్రభాతవార్త:**

సిపిఐ పార్టీ తరపున కార్పొరేటర్లుగా, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లుగా, సర్పంచులుగా, ఉప సర్పంచులుగా నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు రాజకీయ, పరిపాలన అంశాలపై అవగాహన కల్పించేందుకు మార్చి 13, 14 తేదీల్లో పాల్వంచలోని సుగుణ గార్డెన్స్‌లో రెండు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఘనంగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులు డాక్టర్ కె. నారాయణ, పల్లా వెంకట్ రెడ్డి, కె. రామకృష్ణ, పశ్య పద్మ, సయ్యద్ అజీజ్ పాషా విచ్చేసి ప్రజా ప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తారని, ప్రజాస్వామ్యం, హక్కులు మరియు స్థానిక సంస్థల బలోపేతంపై ప్రముఖ వక్తలు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ ఖాసీం, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్, మాడభూషి శ్రీధర్ ప్రసంగిస్తారని వివరించారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించేలా ప్రజా ప్రతినిధులను తీర్చిదిద్దడమే ఈ తరగతుల ప్రధాన ఉద్దేశమని సాబీర్ పాషా వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో సిపిఐ తరుపున పోటీచేసి గెలుపొందిన 310 మంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులందరూ తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలి

## - ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్

**రుద్రంపూర్, మార్చి 9 ప్రభాతవార్త:** కొత్తగూడెం ఉద్యోగులకు మజ్జిగ



ప్యాకెట్ల పంపిణీ చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షలెం రాజు ను ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియా లో ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్, డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలని కోరుతూనే గతంలో ఉద్యోగులకు 75 రోజుల వరకు మాత్రమే పంపిణీ చేయడం జరిగిందని ఈ సంవత్సరం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున 90 రోజుల వరకు ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలని మా యూనియన్ తరపున కోరామని తెలియజేశారు. జనరల్ మేనేజర్ శాలెం రాజు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో వీకేసీఎం నాయకులు గోపు కుమారస్వామి, కాల్వాల శ్రీనివాస్, కి. వెంకటస్వామీ, రాజేంద్ర ప్రసాద్, మల్లికార్జున, రహీం, వెంకట్ రాజు, గడ్డం ముకేష్ తది తరులు పాల్గొన్నారు.

# శబాష్ సర్పంచ్....

- ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పూర్ణ...
- ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు...

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:**

మండలంలోని రేగళ్ళ పెద్ద తండా గ్రామపంచాయతీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ లావుడ్య పూర్ణ కి గిరిజన ప్రజల తరఫున కాంగ్రెస్ నాయకులూ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో గతంలో మా ప్రాంతానికి మొట్టమొదటిసారిగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేసారు. ప్రస్తుతం గిరిజన ప్రాంతానికి మొదటిసారిగా ఎల్ఓసి సహాయం పరిచయం చేసి ప్రజలకు ఆర్థిక సహాయం అందేలా చేసినందుకు గ్రామస్తులు అభినందించారు. రేగళ్ళ పెద్ద తండా పంచాయతీకి చెందిన 8వ వార్డు సభ్యులు గొగ్గిల సుధీర్ అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ లావుడ్య పూర్ణ స్పందించారు. మంత్రి పొంగులేటి శీనన్న సహకారంతో తెలంగాణ ప్రభుత్వము నుండి ఎల్ఓసీ ద్వారా రూ.1 లక్ష ఆర్థిక సహాయం సుధీర్ కి దగ్గరుండి అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ సర్పంచ్ లావుడ్య పూర్ణ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఎప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ, ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు ముందుకు వచ్చి "నేనున్నాను" అని భరోసా ఇస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న సర్పంచ్ లావుడ్య పూర్ణ సేవలను గ్రామ ప్రజలు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేకమైన ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీర మోహన్, ధరావత్ హోలియా, యువనాయకులు నూనావత్ అశోక్, సోమన్న, బానోతు అనిల్, బానోత్ రాజేష్, భూక్యా సాగర్, జాటోతు చిన్ని తదితరులు పాల్గొన్నారు.



# మల్లెమడుగు జెడ్‌పిహెచ్‌యస్ విద్యార్థులకు సిల్వర్ మెడల్

**ఖమ్మం అర్బన్, మార్చి9(ప్రభాతవార్త):**
ఖమ్మం అర్బన్ మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సిల్వర్ మెడల్ దక్కింది. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్పోర్ట్స్ పార్క్ లో ఖమ్మం జిల్లా స్థాయి ఉమెన్స్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థులు సిల్వర్ మెడల్ సాధించారని ప్రధానోపాధ్యాయులు కె.సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య తెలిపారు , ఖమ్మం జిల్లా నుండి మొత్తం తొమ్మిది టీంలు పాల్గొనగా లీకం నాకౌట్ లో వీవి పాలెం, మల్లెమడుగు ఫైనల్ చేరుకొని మల్లెమడుగు విద్యార్థులు సిల్వర్ మెడల్ సాధించారు. వీరికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఏఎమ్ఓ పెసర ప్రభాకర్ రెడ్డి , ఇంటిలిజెన్సీ ఎస్సై ప్రవీణ్ ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ అదర్స్, హెచ్ఎం లక్ష్మి ్ర నరసయ్య చేతుల మీదుగా బహుమతి అందజేశారు, ఫుట్బాల్లో వరుస విజయాలతో జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్ర స్థాయిలో



పథకాలు సాధిస్తున్న మల్లెమడుగు విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి, పాఠశాల ఉపాధ్యాయులు, 59, 60 డివిజన్ల కార్పొరేటర్స్ లలితా రాణి, నిరంజన్ కుమార్,గ్రామ పెద్దలు ప్రత్యేక అభినందనలు తెలిపారు .




# ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలి

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**- బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం**

**నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం మార్చి 09, ప్రభాతవార్త :**
ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞ సమావేశ మందిరంలో సోమవారం బ్యాంకర్లతో డీసీసీ, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు.వ్యవసాయ రంగ రుణాల పంపిణీ, విద్యా రుణాలు, హౌసింగ్ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాల పంపిణీ, పీఎం విశ్వ కర్మ పథకం, పీఎం ఉపాధి కల్పన, ముద్ర పథకాల అమలు, స్వశక్తి మహిళా సంఘాల రుణ పంపిణీ లక్ష్యం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ బ్యాంకర్లతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. మూడవ త్రై మాసికం ముగిసే నాటికి ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ప్రయారిటీ రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 78.53 శాతం చేరుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రయార్టీ రంగ రుణాల పంపిణీ అంశంలో ఆశించిన స్థాయిలో పురోగతి సాధించని బ్యాంకులు చివరి త్రైమాసికంలో లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ రంగ బ్యాంకులు ప్రయార్టీ సెక్టార్ రుణ లక్ష్యాలు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. 202526 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు పంపిణీ చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 22.56 కోట్లు మాత్రమే పంపిణీ చేశామని అన్నారు. యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు 74.57 శాతం పురోగతి సాధించారని, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాల పంపిణీ కొంత మెరుగుపడి 46.66 శాతానికి చేరుకుందని, చివరి త్రైమాసికం ముగిసే లోపు వీలైనంత మేరకు అగ్రి ఇన్ ఫ్రా రుణాలు అందించాలని అన్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు




కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు 202526 లో 2968.3 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ చివరి నాటికి 1800.27 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచే పథకాలపై అవగాహన కల్పించి రుణాలు అందించాలని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి పీఎంఈజిపి క్రింద 211 యూనిట్లను మార్జిన్ మనీ 10 కోట్ల 62 లక్షలతో ఏర్పాటు చేయడం ద్వారా 2321 మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు.మెప్మా ద్వారా ఎం.సి.పి. జనరేట్ చేసిన మహిళా సంఘాలకు రుణ పంపిణీ ప్రక్రియ బ్యాంకర్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో స్వశక్తి మహిళా సంఘాల ఎన్.పి.ఎ. 1.89 ఉందని, దీనిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రుణ రికవరి నోటిసులు జారీ చేయాలని, మొండి బకాయిల వసూళ్లకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు సకాలంలో రుణాల పంపిణీ పూర్తి చేయాలన్నారు.పీఎం విశ్వకర్మ పథకం సంబంధించి శిక్షణ అందించిన తర్వాత బ్యాంకుల వద్ద పెండింగ్లో ఉన్న 169 అభ్యర్థులకు రుణం అందించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవిప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ ఏడి ఈ. నకుల్ రెడ్డి, డీఎస్సీఓ ఏపీఎం జె. సరస్వతి, ఆర్బీఐ ఎల్డీఓ గోమతి, నాబార్డ్ డీడీఎం సుజీత్ కుమార్, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాత శిశు కేంద్రం పిల్లల విభాగంలో కె ఎంసీ యూనిట్ (కంగారు మదర్ కేర్)

**ఖమ్మం వైద్య విభాగం, మార్చి 9(ప్రభాతవార్త):**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మాత శిశు కేంద్రం చిన్న పిల్లల విభాగం లో కంగారు మదర్ కేర్ (కె ఎం సి ) ను సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ ప్రారంభించారు.గతంలో ఐసీయూ లో భాగం గా ఉన్న దీనిని ఆధునికీకరించి ప్రత్యేక విభాగం గా ఏర్పాటు చేశారు.కంగారు మదర్ కేర్ ముఖ్య ఉద్దేశం నెలలు తక్కువ ఉన్న పిల్లలు,తక్కువ బరువుతో పుట్టిన నవజాత శిశువు లకు ఇచ్చే ప్రత్యేక మైన సంరక్షణ పద్ధతి అని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బాబు రత్నాకర్ తెలిపారు.తల్లి యొక్క శరీరం, నవజాత శిశువు శరీరం కాంటాక్ట్ ద్వారా హైపో థెర్మియా కు గురికాదని అన్నారు.ఈ కార్యక్రమం లో పెడియాట్రిక్స్ డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ . రాంబాబు,డాక్టర్.సాయి భార్గవ్, డాక్టర్.చైత్ర,డాక్టర్.శిల్ప,డాక్టర్.జాన్ పాషా,నర్సింగ్ సూపరింటెండెంట్,ఆర్ ఎం ఓ డాక్టర్ అనిత, ఎస్ ఎన్ సి యు సిబ్బంది,తదితరులు , పాల్గొన్నారు. నర్సింగ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బంది నీ సన్మానించారు.

# సమాజ నిర్మాణంలో స్త్రీలదే కీలక పాత్ర

**- గుండాల కవిత**

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 9, ప్రభాతవార్త:**
స్త్రీ అనేక పాత్రలలో తన వంతుగ సమాజ నిర్మాణంలో కీలక పాత్రను పోషిస్తునట్లు యస్.బి.ఐ.టి. కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు. కుటుంబ వ్యవస్థను బలపరచడంతో ఆర్థికంగా, సామాజికంగా స్థిరమైన దేశాన్ని నిర్మించగలుగుతన్నారని వారు అభిప్రాయపడ్డారు. ఎస్ బి ఐ టి కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడకులలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కవిత జ్యోతిప్రజ్వలన అనంతరం విద్యార్థులను ప్రసంగించారు.శాతాబ్దాలుగా అనుభవించిన అణిచివేతను, అసమానతలను గుర్తు చేస్తూ నేడు ఆకాశంలో సగంఅవకాశాలలో సగం అని ఉద్యమించే స్థాయికి ఎదగడానికి పోరాడిన స్త్రీ మూర్తులను వారు కొనియాడారు.
మహిళలు తమపై తాము నమ్మకం కలిగి ఉండాలని, తద్వారా స్వయం శక్తిగా ఎదిగే అవకాశం ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్




డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ, వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య ప్రిన్సిపల్ జి. రాజ్‌కుమార్ , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, మహిళా అధ్యాపకులు కె. స్ఫూర్తి, సుప్రియామీనన్, పద్మావతి, కె. యోజన, యస్. నాగమణి, యన్. సవిత, యస్. సరిత, పి. గ్లోరివిక్టోరియా, పి. హిమబిందు, కె. మీనా, సాహిస్తామీర్జా, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల్లో అగ్రగామి శ్రీ చైతన్య

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 9, ప్రభాతవార్త:** ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ జాతీయ పరీక్ష ఫైనల్ ఫలితాలలో ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు సత్తా చాటారు. 9వ తరగతికి చెందిన శ్రియాస్ రాజ్, 8వ తరగతి చెందిన బాలు శ్రీ సాయి శౌరి , కామిశెట్టి వైభవ్, 6వ తరగతికి చెందిన అన్వేష్, 5వ తరగతి చెందిన షేక్ ఫర్హాన, 3వ తరగతి చెందిన జీవన లక్ష్మి ్ర విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్ గా లాప్టాప్ లను గెలుచుకున్నారు. మిగిలిన 16 మంది విద్యార్థులు ట్యాబ్ లను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య అభినందించారు. ఈ కార్యక్రమంలో డీజిఎం చేతస్ మాథుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టీ ఎల్ యస్ శర్మ, నివేదిత, అర్జున్, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీసీ కె. వి. ఆర్. ఇన్చార్జెస్ హరినాద్ రెడ్డి, ఏం. ఎస్. యస్., ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రామయ్య సేవలో ప్రముఖులు

**భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త :** లాల్ బహుదూర్ శాస్త్రి నేషనల్ అకాడమిక్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ న్యూఢిల్లీ డైరెక్టర్ శ్రీరామ్ తరణి కంటి దంపతులు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. సోమవారం స్వామి వారి దర్శనానికి వచ్చిన ఆయనకు దేవస్థానం ఈవో దామోదర్ రావు మరియు అర్చక స్వాములు దేవస్థానం సాంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీ ్ర తాయారు అమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి పట్టు అందించి స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు.

## ఎస్సై సురేష్‌ను కలిసిన మహిళా సర్పంచులు



పినపాక, ప్రభాతవార్త, మార్చి 09:
మండల పరిధిలోని మహిళా సర్పంచులు సోమవారం ఇ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఎస్ ఐ కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామా పంచాయతీల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల భద్రత కోసం సర్పంచుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు మహిళా సర్పంచులు పాల్గొన్నారు.




## నేడే విద్యుత్ వినియోగదారుల సదస్సు

**- ఏఈ వేణుగోపాల్**



పినపాక, ప్రభాతవార్త, మార్చి 09:
కరకగూడెం మండలంలోని విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో నేడు విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహించనున్నట్లు టీజీన్ పీడీసీల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్.వి. వేణుగోపాల్ చారి తెలిపారు. ఈ కార్యక్రమం లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ మార్పు, వోల్టేజ్ హెచ్చు తగ్గులు, నూతన సర్వీస్ మంజూరు, సర్వీస్ రద్దు తదితర సమస్యలపై వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చని అయన తెలిపారు. ఫిర్యాదులను స్వీకరించు సమయం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఉంటుందన్నారు. మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలోని కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థినిలకు అస్వస్థ

**- మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09:



మణుగూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి ఫూలే గురుకుల పాఠశాల (బాలికల)లో విద్యార్థినిలు సోమవారం భోజనం వికటించి అస్వస్థకు గురయ్యారు. రోజు లాగానే ఆదివారం రాత్రిపూట భోజనం చేసిన విద్యార్థినిలు తెల్లవారుజాము నుండే వాంతులు చేసుకోవడంతో గుర్తించిన గురుకుల పాఠశాల సిబ్బంది వారిని వెంటనే నలుగురు విద్యార్థినీలను మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి లోచికిత్స నిమిత్తం చేర్పించి వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. ఈ విషయం తెలిసిన వెంటనే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు ఏరియా ప్రభుత్వ అస్పత్రిలో విద్యార్థినీలను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యలకు సూచించారు. అదేవిధంగా పినపాక మాజీఎమ్మెల్యే, బీఆ ర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి, అక్షర మహిళా మండలి సభ్యులతో కలిసి చిన్నారుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న బీసీ గురుకుల పాఠశాల వార్డెన్, సిబ్బంది కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను వారు డిమాండ్ చేశారు.

## మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు అభినందనీయం

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09:





మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సేవలు అభినందనీయం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్ పీ వీ ) వాక్సిన్ కేంద్రం ప్రారంభించి, ఐటీసీ సంస్థ వారి సౌజన్యంతో రూ.5 లక్షల విలువ చేసే వీల్ చైర్స్ ని అస్పత్రి కి అందజేత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియా ప్రభుత్వ అస్పత్రిని మరింతగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు తీసుకువస్తా అని అన్నారు. తొలుత సేవలు పూర్తి చేసుకొని వెళ్తున్న డాక్టర్ సునీల్ మంజ్నేకర్ కు ఆత్మీయ వీడ్కోలు సన్మానం చేసి, ఆసుపత్రి అభివృద్ధికి చేసిన సేవలను ప్రశంసించారు. అనంతరం 120 మంది ఆసుపత్రి సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ గౌరీ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి , మైనార్టీ అధ్యక్షుడు రహీం పాషా, ఉప సర్పంచ్ అచ్చ నవీన్, వార్డు సభ్యులు కొలపిన్ని మానస, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రతపై నిర్లక్ష్యంతోనే విద్యార్థులకు అస్వస్థ

**– మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09:
ఆహార భద్రతపై హాస్టల్ సిబ్బంది నిరక్ష ్యంతోనే ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులకు అస్వస్థత గురయ్యారని మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ అన్నారు. మణుగూరు లోని ఆ సంఘం కార్యాలయం లో సోమవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మణుగూరు పట్టణంలోని బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో ఆదివారం రాత్రి భోజనం తిన్న తర్వాత విద్యార్థినీలు తీవ్ర అస్వస్థతకు గురైయ్యారని . అస్వస్థతకు గురైన విద్యార్థినీలను వెంటనే ప్రథమ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారని అన్నారు .కనీస ఆహార నియమ నిబంధనలు పాటించక పోవడం వల్ల హాస్టల్లో చేసిన కలుషిత ఆహారం వలన విద్యార్థులకు వాంతులు, విరోచనాలు అయ్యాయని యాజమాన్యం దీనికి పూర్తి బాధ్యత వహించాలని కోరారు. నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవడం తో పిల్లలకు అందించిన నాసిరకపు ఆహారం వల్లనే సుమారు విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయ్యిందని అన్నారు. వారిలో నలుగురు మ్యాత్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని వెంటనే మణుగూరు వంద పడకల ఆస్పత్రిలో చేర్చి చికిత్స చూపిస్తున్నారు. కేవలం రెసిడెన్షియల్ హాస్టల్ లో వండిన మాంసం వల్లనే ఫుడ్ పాయిజన్ అయ్యి ఇరవై మందికి పైగా అస్వస్థతకు గురైతే నలుగురిని మాత్రమే ఆస్పత్రిలో చేర్పించి మిగతా విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ ఐన విషయాన్ని దాచిపెట్టి ఇంటి నుండి తెచ్చిన ఫుడ్ వల్లనే ఫుడ్ పాయిజన్ అయ్యిందని బుకాయిస్తున్న హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్, సిబ్బంది సప్లై చేసిన కాంట్రాక్టర్ పై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు గురిజాల వరలక్ష్మి ్మ, ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి ,లక్కింశెట్టి హేమలత పాల్గొన్నారు.

## న్యాయం కోసం రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్‌ను ఆశ్రయించిన అశ్వాపురం వాసులు

**- గిరిజన దంపతుల ఆవేదన**



అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 10:
తురుమలగూడెం గ్రామానికి చెందిన బానోత్ పుల్లమ్మ లక్ష్మా గిరిజన దంపతులు న్యాయం కోసం తెలంగాణా రాష్ట ఎస్ సి, ఎస్ టి కమీషన్ ను ఆశ్రయించారు. వీరు తెలిపిన వివరాల ప్రకారం వారికి అశ్వాపురం మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామ శివారులో సర్వే నెంబర్ 281 లో ప్రభుత్వం వారిని అర్హులుగా గుర్తించి 1999 సంవత్సరం లో సుమారుగా 3.10 గుంటల భూమి ఇచ్చారని, అట్టి భూమిని అదే గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనేతరులు ఈ గిరిజనుల భూమిని కబ్జా చేయలనే భావనతో గత కొన్ని సంవత్సరాల నుండి వారిని భూమి వద్దకు సాగు చేయడానికి వెళితే దాడి చేస్తున్నారని అన్నారు. అట్టి భూమిని కొంతమంది కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని గత 20 సంవత్సరాలు నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్న న్యాయం జరగక ఓపిక నశించి చివరికి సోమవారం హైదరాబాదులో ఆక్రమణ దారులపై తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ ను ఆశ్రయించామన్నారు. కమిషన్ తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 10:
అశ్వాపురం మండలం మొండికుంట గ్రామ పంచాయతీ పరిది లోని మొండికుంట 3 అంగన్వాడీ కేంద్రం నందు అన్నప్రాసన మరియు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య పాల్గొన్నారు. చిన్నారులచే అక్షరబ్యాసం చేపించి చిన్నారులను ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లమల శివ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కణితి ధనలక్ష్మి ్మ, ఎఎన్ఎం లలితకుమారి, ఆశావర్కర్ కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్ పాయం లత ,పిల్లల మాతృమూర్తులు, గ్రామ ప్రజలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# వైల్డ్ యాక్ట్ పేరుతో ఆదివాసులను తరించే కుట్ర

**- పోడు భూములకు వేస్తున్న ట్రెంచ్‌లు ఆపాలి : ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం**

**- కలెక్టరేట్ ముందు ధర్నా**



గుండాల మార్చి 9 ప్రభాతవార్త :
వైల్డ్ ఆక్ట్ పేరుతో ఆదివాసి గుంపులను మైదాన ప్రాంతాలకు తరలించాలని ఫారెస్ట్ అధికారుల ఆలోచనలు విరమించుకోవాలని కోరుతూ సాగు భూములకేస్తున్న ట్రెంచ్ లు నిలిపివేయాలని కోరుతూ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఏ ఐ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ అధ్యక్షత వహించగా ఏఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఇక్కడ ఉన్నటువంటి ఆదివాసీలు జీవనం అడవిలోనే కొనసాగిస్తున్నారని ఏ రోజు ఎవరికి హానిచేయని ఈ అడవికి మూలవాసులైన ఆదివాసీలను అడవుల నుండి గెంటివేయాలని ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వ అధికారులు కలిసి నోటీసులు ఇచ్చి వాళ్ళని భయభ్రాంతులకు గురి చేస్తూ వారు సాగు చేసుకుంటున్న భూములకు కూడా ట్రెంచ్ లు వేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని వారు అన్నారు. అడవిలో ఉండే మూగ జీవాలే వారితో స్నేహంగా అన్యోన్యంగా ఉంటుంటే నోరున్న మనుషులు వీరితో చెలగాటమాడుతున్నారని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఫారెస్ట్ అధికారులు వీరిని అడవుల నుంచి మైదాన ప్రాంతాలకు తరలించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వారు అన్నారు. భారతదేశ పౌరులైన ఈ ఆదివాసీలు ఎక్కడైనా బ్రతికే అధికారం రాజ్యాంగం వాళ్ళకు కల్పించింది కానీ ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వాలు వాటిని ఉల్లంఘన చేసి ఈ రోజు వారిని అడవిలో నుంచి వారి సంస్కృతిని దెబ్బతీసి వారి జీవనాన్ని దెబ్బతీసి పట్టణ ప్రాంతాల తరలించాలని ఆలోచనలను విరమించుకోవాలని వారు అన్నారు. ఈ జిల్లాలో చాలామంది గిరిజనేతరుల చేతిలో భూములు ఉన్నాయని వాటికి పట్టా లేవని వాటి జోలికిపోకుండా ఓన్లీ ఇంటిగ్రేటెడ్ పీపుల్ అని ప్రచారం చేస్తు వీరి జోలికి పోతున్నారని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. ఆదివాసి హక్కుల ప్రకారం రాజ్యాంగం ప్రకారం 1/70 యక్ట్, పిసా యాక్ట్, అటవీ హక్కుల చట్టం ప్రకారం వీళ్ళకి అన్ని రకాల ఆధారాలు ఉన్నప్పటికీ వాళ్ళని మనుషులుగా చూడకుండా వేధింపులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. వారి సంస్కృతి యే వారి జీవన ఆధారమే అడవేనని వారు జీవించేది మరణించేది అడవిలోనే అని వారన్నారు. వన్యప్రాణుల సంరక్షణ పేరుతో ఫారెస్ట్ వారు తీసుకువచ్చిన వైల్డ్ యాక్ట్ 20 తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆదివాసులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించాలని, సాగు చేసుకుంటున్న భూములకు వేస్తున్న ట్రెంచ్ లు ఆపాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గౌని నాగేశ్వరరావు, కల్తీ వెంకటేశ్వర్లు ముసలి సతీష్, ఆల్ ఇండియా ట్రైలర్ ఫోరం నాయకులు సంధ్య, కోట నాగమణి, గణేష్, సురేష్, రాజు, కృష్ణ, ఉంగరావు, జోగారావు, మడమి రమేష్, జోగారావు, బీమా, తదితరులు పాల్గొన్నారు.

# జియంను కలిసిన దండు సారయ్య

ఇల్లందు, మార్చి 9, ప్రభాతవార్త:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్యను సోమవారం 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. 13వ వార్డులో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. వార్డులోని ఇతర సమస్యలను కాలయాపన చేయకుండా పూర్తి చేయాలని తెలిపారు. 13వ వార్డు ప్రజలకు మంచినీటిని ప్రతిరోజు సరఫరా చేయాలని తెలిపారు. 13వ వార్డుకు గతంలో మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు కావడం జరిగిందని, దానిని ఓపెన్ చేయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లకు కోసం సింగరేణి ఓబీ మట్టిని వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 13వ వార్డు నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని జియం హామీ ఇచ్చినట్లు వార్డు కౌన్సిలర్ దండు సారయ్య తెలిపారు.



# సింగరేణి జామాయిల్ నరికివేత...

**- ప్రేక్షక పాత్ర వహిస్తున్న కేఓసీ యాజమాన్యం**

**- లక్షల్లో సింగరేణికి నష్టం**

టేకులపల్లి మార్చి 9 ప్రభాతవార్త :
కోయగూడెం ఓసి అధికారాల నిరక్ష ్యం సింగరేణి యాజమాన్యంకి నష్టం తెచ్చి పెడుతుంది. సుమారు 15 ఏళ్ల క్రితం సింగరేణి ఓబి గుట్టలపై సింగరేణి యాజమాన్యం జామాయిల్ మొక్కలను నాటింది. ప్రస్తుతం జామాయిల్ మొక్కలు ఏపుగా ఎదిగి కోత దశకు చేరుకున్నాయి. దీంతో అక్రమార్కుల కన్ను జామ్ ఆయిల్ మొక్కలపై పడింది. ఓబి గుట్టల చుట్టూ రక్షణ లేకపోవడంతో కలప అక్రమార్కులు రాత్రికి రాత్రే జామాయిల్ చెట్లను నరికి వేస్తున్నారు. గత నెల రోజులుగా ఈ వ్యవహారం జోరుగా సాగుతున్నప్పటికీ కె ఓ సి యాజమాన్యం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తుంది.



**- రాత్రికి రాత్రే నరికివేత..**

జామాయిల్ నాటి 15 ఏళ్లు కావస్తుంది. దీంతో ఒక్కో చెట్టు టన్ను వరకు బరువు వస్తుంది. ఓబి గుట్టలపై ఉన్న జామాయిల్ ను గుర్తించిన కలప అక్రమార్కులు రాత్రికి రాత్రే మిషన్ల ద్వారా జామాయిల్ మొక్కలను చెట్లు నరుకుతున్నారు. వెంటనే ట్రాక్టర్లను లోడ్ చేసి రహస్యంగా సమీప డిపోలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

**- అక్రమార్కులకు వరం..**

పది చెట్ల నరికితే ట్రాక్టర్ లోడ్ అవుతుండడంతో అక్రమార్కులకు ఈ వ్యవహారం వరంగా మారింది. ఒక ట్రాక్టర్ విక్రయం ద్వారా సుమారు లక్ష నుంచి లక్షన్నర వరకు వస్తుండడంతో పాటు గా అడ్డు చెప్పేవారు ఎవరూ లేకపోవడంతో ఈ దందా యదేచ్ఛగా కొనసాగుతుంది.

**- కే ఓ సి అధికారుల నిర్లక్ష్యం**

చేతికొచ్చిన ఫలసాయాన్ని కాపాడుకొని సంస్థకు లాభాలు తెచ్చి పెట్టాల్సిన కే ఓ సి అదే అన్న యాజమాన్యం అటువైపుగా ఆలోచించడం లేదు. కళ్ళెదుట జరుగుతున్న అక్రమాన్ని కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వచ్చిన ఫల సాయాన్ని అటవీశాఖకు అప్పగించిన ఆ విధంగానైనా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూరేది. కానీ కే ఓ సి అధికారులు నిర్వాకం సింగరేణి యాజమాన్యానికి లక్షల్లో నష్టం తెచ్చిపెడుతుందనడం లో ఎటువంటి సందేహం లేదు.

# రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండి

గుండాల మార్చి 9 ప్రభాతవార్త :
మండలంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వీ సీ దొర, సిపిఎం నాయకులు గోపీలు సోమవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో రైతుల చే నిర్వహించే మహా ధర్నాలో మంగళవారం కులసంఘాలు, పార్టీలకు అతీతంగా ఎటువంటి భేదాభిప్రాయం లేకుండా ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు, ప్రతి రైతు బిడ్డ, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, మేధావులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ నెంబర్లు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ ధర్నా మన రైతన్నల ధర్నా, మన సమస్యను మనమే గొంతెత్తి ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతులేనిదే రాజ్యం లేదు అని ప్రగల్బాలు పలికే రాజకీయనాయకులు రైతులకెందుకు ఇన్ని కష్టాలు తెస్తున్నారు. యూరియా, కరెంట్ కష్టాలు పోవాలంటే రేపు జరిగే రైతు మహా ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొనాలి. వాళ్లే చేస్తారు మనకెందుకు అని అనుకోకుండా ప్రతి ఒక్క రైతు బిడ్డ పాల్గొనాలని కోరారు. గ్రామాలల్లో తెలిసిన వాళ్ళు తెలియనివాళ్లకు తెలియజేసి కదలి రావాలని కోరారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం..

- ప్రజాపాలనతోనే ప్రగతి
- కోటి వ్యయంతో అంతర్గత రహదారులకు శంకుస్థాపన
- ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన

ఇల్లందు, మార్చి 09, ప్రభాతవార్త:





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ఇల్లందు ఎమ్మెల్యే కోరంకనకయ్య తెలిపారు. సోమవారం ఇల్లందు మండలంలోని తిలక్ నగర్, మామిడిగూడెం, కొమ్ముగూడెం గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సుమారు రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రహదారులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

**- సంక్షేమ పథకాలు - ఇందిరమ్మ ఇళ్లు**

గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష ్యంగా తీసుకుని పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, ఇప్పటికే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఏప్రిల్ నెలలో మరో దఫా అర్హులకు ఇళ్ల మంజూరు జరగనున్నట్లు వెల్లడించారు.

**- పరిశుభ్రతకు ప్రాధాన్యం**

కొమ్ముగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రొంపేడు సెంటర్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలకు తడి, పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, 99 రోజుల ప్రణాళిక ద్వారా గ్రామ సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

**- పీహెచ్‌సీ తనిఖీ - విద్యుత్ అధికారులకు ఆదేశాలు**

అనంతరం రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అక్కడి వైద్యసేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్ సమస్య ఉన్నట్లు గమనించి విద్యుత్ శాఖ ఏఈతో ఫోన్‌లో మాట్లాడి తీవ్రంగా స్పందించారు. ఆసుపత్రి ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న 33 కేవీ విద్యుత్ లైన్‌ను తక్షణమే తొలగించాలని, విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు.

"గ్రామ అభివృద్ధి మనందరి బాధ్యత. అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధన్‌సింగ్, ఏఈలు స్వాతి రాజు, రామకృష్ణ, డాక్టర్ కవితతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పునెం సురేందర్, తాటి యశోద, కునుసోతో రాము, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము తదితరులు పాల్గొన్నారు.



## పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పేరు కొనసాగించాలి

దమ్మపేట, మార్చి 9(ప్రభాతవార్త):
పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ ఉపాధి పథకం పేరును కొనసాగించాలని, పెండింగ్ కూలి వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. సోమవారం మండలంలోని మంద




లపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఉపాధి పథకాన్ని తీసుకురావడంలో వామపక్షాలు కృషి ఎంతో ఉందని అన్నారు. గ్రామాల్లో పని గ్యారంటీ ఇవ్వబడుతున్న ఉపాధి హామీ పథకాన్ని నేరుగార్చడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించకుండా నీరుగార్చిందని అన్నారు. ఉపాధి హామీ పని దినాలు వ్యవసాయ తరుణంలో 60 రోజులకు తగ్గించిందని పేర్కొన్నారు. వి పి జి రాంజీ పేరుతో ఉపాధి కూలీలను మభ్యపెడుతుందని విపిజి రాంజీ పేరును వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, వెంకటేశ్వరరావు, ఝాన్సీ నాగమణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పనుల్లో భాగంగా డ్రైనేజీల క్లీనింగ్

దమ్మపేట, మార్చి 9 (ప్రభాతవార్త):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం దమ్మపేటలో డ్రైనేజీ నీరు రోడ్డు లెవెల్ కి పారుతున్న



ప్రదేశాల్లో జేసిబి తో కాల్వలో ఉన్న మన్ను మేటలను తొలగించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కి తరలించారు. ఈ సందర్భంగా పాలక వర్గ సభ్యులు మాట్లాడుతూ రోడ్డు వెంబడి షాపులు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు డ్రైన్ పై ఉన్న బిల్లలను తీసి, అడ్డుగా ఉన్న సముదాయాలను తొలగిస్తే డ్రైన్ లను శుభ్రం చేయడానికి వీలుగా ఉంటుందన్నారు. గ్రామాభివృద్ధి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, చాట్ల శ్రీను, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీ నారాయణ, గ్రామస్తులు పండూరి వీరబాబు, తోట మల్లేశ్వరరావు, చిన్నశెట్టి గోపి, పంచాయతీ సిబ్బంది బసవయ్య, విజయ్, సింగ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

### కొత్రివారిగుంపులో నూతన విద్యుత్‌లైన్‌కు శ్రీకారం

అశ్వారావుపేట రూరల్, మార్చి 9 (ప్రభాతవార్త):
స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం హైస్కూల్‌లో జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే జారె హాజరయ్యారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ పరీక్షలు విద్యార్థుల జీవితంలో చాలా





ముఖ్యమైనవి అని భయపడకుండా ధైర్యం పరీక్షలు వ్రాయాలని సూచించారు. అనంతరం మండలంలోని కొత్రివారిగుంపులో నూతన విద్యుత్ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో కొత్త విద్యుత్ లైన్ పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకువస్తానని అన్నారు. అక్కడ నుండి మండలంలోని వినాయకపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే జారె పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీలో అమ్మసేవా సదనం వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కూరపాటి అనసూయ ఇటీవల మరణించగా సోమవారం జరిగిన దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనసూయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆశ్రమ నిర్వహణకు అనసూయ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ ధరలు తగ్గించాలంటూ సిపిఎం నిరసన

దమ్మపేట, మార్చి 9 (ప్రభాతవార్త):
కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేటలో బస్ స్టాండ్ సెంటర్ లో ప్రధాన రోడ్డుపై సిపిఎం నాయకులు గ్యాస్ బండతో నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర నరేంద్రమోదీ ప్రభుత్వం యుద్ధం పేరుతో సామాన్యులపై పెను భారాలు మోపుతుందన్నారు. పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డాలక్ష్మీనారాయణ, నారపోగు అనిల్ కుమార్, కొలికపోగు ప్రశాంత్, కొప్పుల శ్రీనివాసరావు, కొలికిపోగు సుమంత్, శీలం శ్రీనివాసరావు, గడ్డిపాటి సత్యం, భోగి సత్యం, హరి తదితరులు పాల్గొన్నారు.







## టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: ఎంఇఓ

అశ్వారావుపేట అర్బన్, మార్చి 9 (ప్రభాతవార్త)
ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలకు



అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంఇఓ ప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆరు ఆశ్రమ పాఠశాల లు, మూడు గురుకులాలు, నాలుగు ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 19 పాఠశాలల నుండి 704 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయనున్నారని అన్నారు. వీరిలో 651 మంది మన మండలంలో మూడు పరీక్షా కేంద్రాలలో పరీక్షలకు హాజరవుతుండగా, భీముని గూడెం ఆశ్రమ పాఠశాలకు చెందిన 53 మంది విద్యార్థులు దమ్మపేట మండలంలో గొల్లగూడెం పరీక్ష కేంద్రంలో హాజరవుతున్నారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవడమైందని అన్నారు.

## ఇన్‌స్పైర్ అవార్డుకు పేట హైస్కూల్ విద్యార్థి ఎంపిక

అశ్వారావుపేట రూరల్, మార్చి 9 (ప్రభాతవార్త):
భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం వారు ప్రతీ ఏటా నిర్వహించే



ఇన్ స్పైర్ అవార్డుకు అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నూతి సాయి కౌశిక్ ఎంపిక అయ్యాడు. సైన్స్ ఉపాధ్యాయులు చలపతిరావు పర్యవేక్షణలో బహుళ ప్రయోజనాల గొడుగు ను ప్రయోగాత్మకంగా తయారుచేస్తున్నాడు. జిల్లాస్థాయిలో అక్టోబర్ నెలలో నిర్వహించే ఇన్ స్పైర్ మనక్ ప్రదర్శనలో తన ప్రాజెక్టును ప్రదర్శించనున్నాడు. తమ పాఠశాల విద్యార్థి ప్రాజెక్టు ఇన్ స్పైర్ కు ఎంపిక కావడం పట్ల హెచ్ఎం హరిత, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## పేట మున్సిపాలిటీలో 2కె రన్ కార్యక్రమం

అశ్వారావుపేట అర్బన్, మార్చి 9 (ప్రభాతవార్త):
99 రోజుల కార్యాచరణ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీలో సోమవారం 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ సారధ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు, నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొనగా మున్సిపాలిటీ కార్యాలయం నుండి రింగ్ రోడ్ సెంటర్ మీదుగా బస్టాండ్ పుర వీధిలో 2కె రన్ కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కౌన్సిలర్‌లు, మెప్మా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఐకేపీ అధికారుల అవినీతి బట్టబయలు....

**దొంగలను కాపాడే ప్రయత్నంలో ఉన్నతాధికారులు...?**

**లక్షల డబ్బులు జేబులు నింపుకున్న దౌర్భాగ్యం....**

**ధాన్యం కొనుగోళ్లలో ట్రక్కు సీట్ల గోల్మాల్ చేసిన వివోఏలు..**

**డబ్బులు రికవరీ చేయకుండానే..**

**రైతులకు ముట్టినట్లే సంతకాలు..!**

**విచారణ అంతా తప్పుల తడకే...?**

**మా డబ్బులు మాకు ఇప్పించండి అంటూ రైతులు విజ్ఞప్తి**

*కొణిజర్ల మార్చి 09 ప్రభాత వార్త :*

మహిళా సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్నామని మాటలు చెప్పుకునే సెర్ప్ డిఆర్డిఏ ఐకెపి అధికారుల అవినీతి బాగోతం బట్టబయలైంది.... మహిళలను మహారాణులుగా చేయాలని ప్రభుత్వ సంకల్పానికి కొందరు ఐకెపి అధికారులు తూట్లు పొడిచి అవినీతికి కేరాఫ్ గా మారారు మహిళా సంఘాలు అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యానికి కొందరు అధికారుల తీరు కలంకంగా మారిందనే సందేహం లేదనిపిస్తుంది గ్రామాల్లో..గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాలకు అంకురార్పణ చేసి అభివృద్ధికి బాటలు వేయడమే కాకుండా వారిని అనేక ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి ముందుకు నడిపిస్తున్న విషయం తెలిసిందే .. కానీ అందులో పనిచేసే కొందరు ఐకేపీ అధికారులు ఇదే అదునుగా భావించి ఏమాత్రం జంకు, బెంకు లేకుండా ఏళ్ల తరబడి అడుగడుగునా అవినీతికి పాల్పడుతూ యమ దర్జాగా కొలువులుసాగిస్తూ .. అవినీతికి పాల్పడుతూ రైతన్నల సొమ్ము జేబులు నింపుకుంటున్నారు...కొణిజర్ల మండలంలో కొందరు వివోఏ లు చేసిన అవినీతి బట్టబయలై కళ్లముందు అక్షర సాక్షాలుగా కనిపిస్తున్నా.. ఇట్టి అవినీతిపై సంబందించిన ఉన్నతాధికారులు కళ్ళు లేని కబోదులవలే చూసి చూడనట్లు వదిలేసి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవనీ... అవినీతి రాకాసురులను కాపాడుకునేందుకు కొందరు అధికారులు ఇట్టి అవినీతిని మరుగున పడేసారని బాధిత రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాకు కూతవేటు దూరంలో ఉన్న కొణిజర్ల మండలంలో ధాన్యం కొనుగోళ్లలో ఐకెపి అధికారులు బరితెగించి యమ దర్జాగా అవినీతికి పాల్పడి రైతన్నలకు రావలసిన డబ్బులను లక్షల్లో మింగేసినా గాని జిల్లా ఉన్నతాధికారులు తొంగి కూడాచూడకపోవడం ఏంటని పలు విమర్శలు బహిరంగంగానే వెలువెత్తూన్నాయి... రైతులకు ఇచ్చే ట్రక్కు సీట్లు గోల్మాల్ చేసి, దర్జాగా డబ్బులు స్వాహా చేసి అక్రమాలకు పాల్పడిన వాస్తవాన్ని.. వార్త పత్రిక ద్వారా పలు కథనాలు రాసి వెలుగులోకి తీసుకొచ్చిన సంగతి విధితమే. ఐనా ఇట్టి అవినీతిపే సంబందిత మండల ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు ఎంక్వయిరీ చేసి అవినీతి జరిగిన మాట వాస్తవమేనని తెల్చి పత్రికాముఖంగా వివరణ ఇచ్చినారు..అంతేకాకుండా, రైతులకిచ్చే ట్రక్కు సీట్ల డబ్బులు అందరికి ఇచ్చేలా చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేస్తానని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది.ఇక ఎవరికి వారు రైతులు, ట్రాక్టర్ యజమానులు మాకు ఐకేపీ వివోఏలు డబ్బులు ఇస్తారని ఎదురు చూస్తున్న తరుణంలో సంబందించిన వివోఏలు నేరుగా రైతుల ఇళ్లకు వెళ్లి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన ట్రక్ సీట్లకు ఇచ్చే డబ్బులు ముట్టినవవని సంతకం పెట్టాలి.. లేదంటే వచ్చే పంట కాలానికి మీకు దాన్యం కొనుగోలు సెంటర్ ఉండదనీ, సకాలంలో బస్తాలు పంపించరని .. కాటాలు వేయరనీ, వేరే ఉరికెళ్లి ధాన్యం అమ్ముకోవాల్సి వస్తుంది, మీరే ఇబ్బంది పడతారని, బూటకపు మాటలతో రైతులు భయపడేలా మాటలు చెప్పి మరీ పది మందికి తప్ప మారెవరికీ ఒక్క పైసా ఇవ్వకుండా ముట్టినట్లు సంతకాలు చేయించుకొని.. అట్టి సంతకాల లిస్టును సంబంధిత అధికారులుకు నివేదించినారు. అది చుసిన ఏపీఎం అంతా వాస్తవమేనని నమ్మి, జరిగిన సంగతి పై రిపోర్ట్ తయారు చేసి జిల్లా డిఆర్డిఒ పిడికి అందించడం జరిగింది. కానీ ఇట్టి రిపోర్ట్లో కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే అవినీతి జరిగిందని, బాధితులకు తిరిగి డబ్బులు ఇప్పించామని తప్పుల తడకగా నివేదిక తయారు చేయడం కోసమెరుపు.. కానీ వాస్తవమేమిటంటే మండలంలో పలు గ్రామాల్లో రెండు సంవత్సరాలుగా జరుగుతున్న లక్షల రూపాయలు అవినీతిని వెలికి తీయకుండా చూసి చూడనట్లు వ్యవహరించడమేంటని రైతులు విమర్శిస్తున్నారు. కాగా ఇట్టి రిపోర్టుపై సంబంధిత ఏపీఎంను వార్త ప్రతినిధి వివరణ కోరగా..నేను కొణిజర్ల మండలంలో ఐకేపీ ఏపీఎం గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఆరు నెలలు మాత్రమే అవుతుందనీ,నేను ఉన్నప్పుడు జరిగిన అవినీతిపై విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడం జరిగిందనీ. కానీ గత రెండు సంవత్సరాల కాలంలో జరిగిన విషయాలపై అప్పటి ఏపీఎం వారికే తెలవాల్సి ఉందని, అందువల్లనే అప్పటి విషయంలో నేను జోక్యం చేసుకోలేదని తెలపడం జరిగింది. అనంతరం వార్త ప్రతినిధి స్పందించి అసలు ఐదు,పదిమంది రైతులకు మినహా మరెవరివరికీ డబ్బులు ఇవ్వకుండా సంతకాలు ఎలా పెట్టించారని అడగగా,ఏపీఎం స్పందించి ఓ రైతుకు ఫోన్ చేసి మీకు దాన్యం కొనుగోలు ట్రక్ సీట్లకు సంబందించిన డబ్బులు ఇచ్చారా లేదా అని అడగగా ఆ రైతు ఇవ్వలేదని చెప్పడం గమనార్హం. ఇలా కొందరు ఐకేపీ అధికారులు తప్పు చేసి కూడా.. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేలా మరో తప్పు చేయడం వెనుక ఉన్న ధైర్యానికి గల పునాదికి కొందరు అధికార పెద్దల అండదండలేనని రైతులు విమర్శిస్తూ.. రైతులను ఆదుకునే అధికారులే లేరా, మండలలో పలు గ్రామాల్లో రెండు ఏళ్ళ తరబడి మా కష్టాన్ని అక్రమంగా ఐకేపీ అధికారులు దోచుకొంటూన్నా , ఇట్టి అవినీతికి స్వస్తి పలకకుండా,అంటీ ముట్టనట్లు ఉంటారా, మా దుస్థితి ఇంతేనా.. పలు గ్రామాల్లో జరిగిన అవినీతిపై క్షేత్రస్థాయిలో ఎంక్వయిరీ చేసి, బాధ్యులపై తగు చర్యలు చేపట్టి, అవినీతికి స్వస్తి పలికి,రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఉన్నతాధికారులను ముక్త కంఠంతో కోరుతున్నారు



## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కేజీ సిరిపురం గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం

*వైరా రూరల్ మార్చి 9 ప్రభాతవార్త.*

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామంలో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాన్ని కేజీ సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి పరిసరాల్లో శానిటేషన్ పనులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూగ్రామంలో ప్రజలందరూ మన ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి. పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాల మరియు అంగన్వాడీ పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు.గ్రామపంచాయతీ పరిధిలో చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ పుష్పావతి గ్రామ సెక్రటరీ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..



## వైరా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీ షురూ

*వైరా టౌన్ మార్చి 9 (ప్రభాతవార్త)*

వైరా మహిళలను వేధిస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సోమవారం వైరా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో (హెచ్‌పీవీ) వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మరియు వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించడం జరిగినది.ఇది గర్భాశయా మరియు సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ఉండడం కోసం ఈ వ్యాక్సిన్ 14 నుంచి 15 సంవత్సరాల మధ్య ఉన్న ఆడపిల్లలకు ఉచితంగా వేయడం జరుగుతుంది.ఈ వ్యాక్సిన్ 4500 విలువ గల వ్యాక్సిన్ పూర్తిగా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది.14 నుంచి 15 మంత్రాల లోపు పిల్లలు కి తప్పకుండా వేపించు సద్వినియోగం చేసుకోవాలి వచ్చేటప్పుడు ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావలెను. పిల్లలను తల్లిదండ్రులు వారి అనుమతితో తీసుకొని వచ్చి వ్యాక్సిన్ వేయించుకోగలరు డాక్టర్లు తెలిపారు.






## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### ఖాళీ స్థలాలలో చెత్త తొలగించకపోతే పంచాయతీ స్వాధీనం

### కొత్త తండా గ్రామ సర్పంచ్

*కారేపల్లి మార్చి 9 ప్రభాతవార్త*

గ్రామ పంచాయతీలో ఖాళీగా ఉన్న ఇంటి స్థలాల్లో చెత్తాచెదారం తొలగించకపోతే అట్టి స్థలాన్ని గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకుంటుందని తెలుపుతూ పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని కొత్త తండా గ్రామ సర్పంచ్ ధారావత్ మంగీలాల్ అన్నారు. సింగరేణి మండలం కొత్త తండా గ్రామపంచాయతీలో



సోమవారం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయతీ కార్యదర్శి హరి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో గల సిసి రహదారుల ప్రక్కన ఎర్రవరం పోసి చదును చేయించినట్లు తెలిపారు. కొత్త తండా గ్రామపంచాయతీ పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైనందున గ్రామస్తులు పరిసరాల పరిశుభ్రత సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. ఇళ్లలో వరద నీరు రహదారి పై ప్రవహించకుండా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంటలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బోర్ల మరమ్మత్తులు చేయించడంతోపాటు ప్రతి ఇంటికి నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చూస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే గ్రామపంచాయతీ నూతన కార్యాలయానికి సంబంధించి స్థల సేకరణ నిర్మాణ పనులు చేపడతామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. వార్డుల వారి సమస్యలను గుర్తించామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసిన:

### పూర్వ విద్యార్థులు ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గద్దల నరసింహారావు

*వైరా రూరల్ మార్చి 9 ప్రభాతవార్త*

వైరామండల పరిధిలోని పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు(20002001)బ్యాచ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గ్రామ సర్పంచ్ గద్దల నరసింహారావు చేతుల మీదుగా పరీక్షలు కు అవసరమైన సామాగ్రి(ప్యాడ్లు,పెన్నులు, స్కెళ్ళు,పెన్సిల్లు,) ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గద్దల నరసింహారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో, క్రమశిక్షణతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పాఠశాల పూర్వ విద్యార్థులు మీకు ఈ సామాగ్రి అందించారని,ప్రతి ఒక్కరు మంచిగా చదివి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. ఇమ్మానియేల్,పూర్వ విద్యార్థులు మోదుగు వినోద్ కుమార్,కాకాని శ్రీవాణి,ఇరు పార్శపు రవికుమార్, పాఠశాల టీచర్లు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పదిలో నూరు శాతం ఉత్తీర్ణతపై కృషి...

## - గిరిజన ఆశ్రమ స్కూల్స్ ఏ,సి,ఎం,ఓ,రాములు....



**సత్తుపల్లి మార్చి 9 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాలోని గిరిజన వసతి గృహాలు, పాఠశాలల్లో పదవ తరగతి విద్యన అభ్యసిస్తున్న విద్యార్థినీలకు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక చర్య లు చేపట్టినట్లు గిరిజన ఆశ్రమ పాఠశాలల మాన్యుటరింగ్ అధికారి (ఏ సి ఎం ఓ) ఎల్ రాములు తెలిపారు. భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఆదేశాలు మేరకు జిల్లాస్థాయి అధికారికి ప్రతి జిల్లాలోని రెండు గిరిజన ఆశ్రమ పాఠశాలలను అప్పగించినట్లు ఈ రెండు పాఠశాలలోని విద్యను అభ్యసించే విద్యార్థినిలకు 10వ తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు వచ్చే విధంగా వారికి కేటాయించిన పాఠశాలల్లో ప్రత్యేక కృషి జరుపుతున్నట్లు రాములు తెలిపారు. సత్తుపల్లి గిరిజన ఆశ్రమ స్కూల్స్ లో సోమవారం సందర్శించి పదవ తరగతి విద్యార్థినిలకు పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత ఎలా సాధించాలి అనేదివారికి తర్ఫీదుఇవ్వటం జరిగింది. తనకు సత్తుపల్లి కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలను కేటాయించారని ఇందులో విద్యనభ్యసించే పదవ తరగతి విద్యార్థినిలు కు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఇద్దరూ ప్రత్యేక ట్యూటర్స్ , వీరితోపాటు ప్రతి ఆశ్రమ పాఠశాల స్కూలుకు ముగ్గురు టీచర్ లు చొప్పునపెట్టి ప్రతిరోజు ఉదయం, రాత్రి వేళల్లో విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న మెనూతో పాటు అదనంగా బిస్కెట్స్, టి, అరటి పండ్లు, ఇస్తున్నట్లు రాములు తెలిపారు. ఆయన వెంట ఎస్సీ, ఆర్, పి ,బి, బాలు, స్థానిక గిరిజన హాస్టల్ వార్డెన్ రూప, విద్యార్థినిలుఉన్నారు.

# హెచ్ పివి వ్యాక్సిన్ పంపిణీ



**పెనుబల్లి, మార్చి 09, ప్రభాతవార్త:**

పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు నిర్వహించిన హెచ్ పివి వ్యాక్సి న్ పంపిణీ కార్యక్రమాన్నిసత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా ప్రత్యేక కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా బాలికలకు టీకా వేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, మండలం నాయకులు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి...

## - మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే...



**సత్తుపల్లి మార్చి 9 ప్రభాతవార్త:**

నేటి సమాజంలో పురుషులతో దీటుగా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనిఅందుకు తమ వంతు, ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించడంలో ముందు ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అన్నారు. సత్తుపల్లి దికిరాణా మర్చంట్స్ కళ్యాణ మండపం నందువాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్,ఆర్యవైశ్య మహిళా విభాగ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పై విధంగా అన్నారు. గతంలో లాగామహిళలలు వంటింటికే పరిమితం కాకుండ నేడు మహిళలు పలు రంగాల్లో రాణిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమలపాషా, మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీ ద్వారా మహిళలకు అందించే పథకాల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగయి దయానంద ని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ ఎండి రెహనా బేగంని వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణుని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబుని 17వ వార్డు కౌన్సిలర్ కొత్తూరు తులసిని మార్తాండ హాస్పిటల్ డాక్టర్ రాగిణి ని మహిళలు ఘనంగా శాలువాలతో సత్కరించారు. మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కాటేపల్లి దుర్గారావు, ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు గుండు రేణుక, కార్యదర్శి కాకర్ల మోనిక, గుడిమెట్ల గాంధీ, కన్వీనర్స్ పెనుగొండ మోహిని, గార్లపాటి సునీత ,అడపా లక్ష్మీ ్త తులసి, ఇడపలపాటి అనసూయ, వందనపు మంజుల, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ పోలిశెట్టి శివకుమార్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, గుండు ఉమామహేశ్వరరావు, రీజియన్ చైర్మన్ పోకూరి కృష్ణ ప్రసాద్, వంటిపల్లి ఆదినారాయణ, వనమా నరేష్ గోళ్ళ ప్రసాద్, అడపా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా 108 సంవత్సరాల కర్నాటి బసవమ్మకు పాదాభివందనం

## - మాతృమూర్తికి పాదాభివందనాలు చేసిన మహిళలు, వారసులు కుటుంబ సభ్యులు





**కల్లూరు, మార్చి 09, ప్రభాతవార్త :**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామంలో కర్నాటి బసవమ్మ నేటి వరకు కూడా మంచి ఆరోగ్యంతో ఆరు తరాలు చూసినటువంటి మహా మాతృమూర్తి బసవమ్మ వారి సంతానం పది మంది పిల్లలు, వారి రెండవ తరం 26 మంది మూడవ తరం 78 మంది నాలుగో తరం 136 మంది, చూచిన మహిళ మూర్తి నేటి వరకు తన కార్యక్రమాలను తను స్వయంగా చూసుకుంటూ నివసిస్తున్నారు వారి పిల్లలలో ఒక కూతురు ముగ్గురు కొడుకులు, అనారోగ్యం కారణంగా మృత్యువాత పడిన మిగిలిన వారంతా మంచి స్థాయిలో ఉంటూ ఈరోజు మహిళలు మహారాణులు కార్యక్రమంలో వారికి ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి, పాదాభివందనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ జిల్లెల్ల స్వాతి పాల్గొని వారికి శాలువాతో సత్కరించి మిఠాయి పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామములో మహిళా మహారాణులు ధన్యవాదాలు తెలియజేసి అభినందించారు.

# స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



**పెనుబల్లి, మార్చి 09, ప్రభాతవార్త:**

పెనుబల్లి మండలం నీలాద్రి నందలి శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారి దేవస్థానం నందు విశ్వాస నామ సంవత్సరం సోమవారం షష్టి తిథి పురస్కరించుకుని ఉదయానే భక్తులు కోనేటి స్నానమాచరించి, స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మన్, రెనోవేషణ్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొనీ స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు వారు తెలిపారు.




# సత్తుపల్లి ఏరియాఆసుపత్రిలో హెచ్ పివి వ్యాక్సిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే...



**సత్తుపల్లి మార్చి 9 ప్రభాతవార్త:**

సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు నిర్వహించిన హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా ప్రత్యేక కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ టీకా వేయించుకున్న వారికి ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండాభవిష్యత్తులో దీన్ని నివారించడానికి వీలు కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ క్యాన్సర్ మహమ్మారికి సంబంధించిన వ్యాక్సిన్ ప్రభుత్వం కల్పించినందుకు బాలికలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు స్వయంగా కొందరు బాలికలకు హెచ్‌పీవీ టీకా సింగిల్ డోస్ ఒక్కరికి 0.5 మి.లీ మోతాదు చొప్పున వేశారు. గంగారం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రామిశెట్టి అవినాష్ మాట్లాడుతూ ప్రతీ టీకా డోస్‌కు పూర్తి బాధ్యత ఉంటుందని, టీకా వృథా కాకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టీకా వేయించే ముందు బాలిక ఖాళీకడుపుతోఉండకూడదన్నారు. వయస్సును ఫొటో ఐడీ ద్వారా నిర్ధారించాలని, అలాగే యూవిన్‌లో ఓటీపీ కోసం తల్లిదండ్రులు, సంరక్షకుల మొబైల్ నంబర్ అందుబాటులో ఉండాలని డాక్టర్అవినాష్ సూచించారు. ఇప్పటికే టీకా తీసుకున్నట్లైతే సంబంధిత వివరాలను యూ విన్‌లో నమోదు చేయాలన్నారు. టీకా అనంతరం 30 నిమిషాలు పరిశీలనలో ఉంచడం తప్పనిసరి అన్నారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా సూపరిండెంట్ డాక్టర్ సురేష్ నారాయణ, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ బాబు,సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, ఆసుపత్రివైద్యులు డాక్టర్ సాత్విక్, డాక్టర్ ఖాసిం, డాక్టర్ వసుమతి, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ ప్రేమలత, వైద్య సిబ్బంది,సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## - పెనుపెల్లి ఏరియా ఆసుపత్రిలో...

పెనుబల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు నిర్వహించిన హ్యూమన్ పాపిలోమా ( హెచ్ పీవీ) వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. హెచ్ పి వి యొక్క ఆవశ్యకతను వివరించి బాలికలకు ఎమ్మెల్యే స్వయంగా హెచ్ పి వి టీకా వేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సూపరిండెండెంట్ డాక్టర్ కిరణ్, లంక సాగర్ వైద్యాధికారి డాక్టర్ చింత కిరణ్, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



# పారిశుద్ధ్య కార్మికులు చేసే సేవలు ఎనలేనివి

## మహిళా పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం ఇన్చార్జి ఇన్స్పెక్టర్ శివ నాగుల శ్రీనివాస్, 2వ వార్డు కౌన్సిలర్ ఏనుగు స్వరూపలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డులో పరిధిలోని కరుణగిరిలో మహిళా పారిశుధ్య కార్మికులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం నాడు మహిళా కార్మికులను సత్కరించడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు ప్రతి ఒక్క పౌరుడు కూడాను బాధ్యతతో మహిళలను గౌరవించి వారి అభిప్రాయాలకు విలువనివ్వాలన్నారు. పారిశుధ్య కార్మికులు చేసే సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్మికుల యొక్క కష్టాలను గుర్తించి ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రత పాటిస్తే వీధులు మాత్రమే కాదు మనం ఉంటున్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంటాయని తద్వారా అందరూ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని అన్నారు. రెండవ డివిజన్ వార్డు కౌన్సిలర్ ఏనుగు స్వరూప మాట్లాడుతూ మహిళలలను, ఆడపిల్లలను గౌరవించి వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించిన నాడే నిజమైన మహిళా దినోత్సవం అని అన్నారు. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో మహిళలపై, ఆడపిల్లలపై అనేక రకాల ప్రకృత్యాలు జరుగుతున్నాయని, గృహహింస పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరులందరూ బాధ్యతతో మెలగాలని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ రాయుడు, ఏ హెచ్ టి యు బాధ్యులు భాస్కర్, ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్, వి రాజేష్, షీ టీమ్స్ రుక్మిణి శోభారాణి సౌజన్య కిరణ్ , స్థానిక నాయకులు ఏనుగు మహేష్, సుజాత, డాక్టర్ రహీం తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

నేలకొండపల్లి మార్చి 9 ప్రభాతవార్త:



గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా చేపట్టాలని ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆచార్లగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి వనం, గ్రామ పరిసరాల విస్తృత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.గ్రామం లోని సైడ్ కాలువలను శుభ్రం చేయడంతో పాటు చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, వార్డు సభ్యుడు కొలికపొంగు వెంకయ్య, ఇతర పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మిలియన్ మార్చ్ కు అధిక సంఖ్యలో తరలిరావాలి

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు పిలుపు

నేలకొండపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:

తెలంగాణ అమరువీరులను స్మరించుకునేందుకు ఈనెల 10వ తేదీన హైద్రాబాద్ లో తలపెట్టిన చలో గన్ పార్క్ కార్యక్రమంను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు



శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి నందు గ్రేట్ మిలియన్ మార్చ్ డే పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ మిలియన్ మార్చ్ లో గ్రామ, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని చెప్పారు. గ్రేట్ మిలియన్ మార్చ్ డే విజయవంతం చేసి తెలంగాణ అమరవీరులను స్మరించుకుందామని చెప్పారు. తెలంగాణ హక్కుల దినంగా పాటించేందుకు ఉద్యమకారులు అందరూ అమరవీరుల స్థూపం వద్దకు తరలిరావాలని కోరారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు తీగ రాములు, మందడి వెంకటేశ్వరరావు, జీ.అంజి, ఎస్.యాకయ్య, కె.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే లో సత్తా చాటిన మైకేల్ పాల్

నేలకొండపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రదేశ్ లోని పల్నాడు జిల్లా, చిలకలూరిపేట నందు జరిగిన ఆల్అండియా స్థాయి కరాటే పోటీలో విద్యార్థి మల్లెబోయిన మైకేల్ పాల్ (9) సత్తా చాటారు. కొత్తకొత్తూరు గ్రామం లోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాల



నందు మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి మైకేల్ పాల్ కరాటే లో ప్రతిభ కనపరిచారు. చిలకలూరిపేటలో జరిగిన ఆల్ ఇండియా ఓపెన్ పూనాకోషి షోటోకాన్ కరాటే చాంపియన్ షిఫ్ లో సబ్ జూనియర్ బాలుర అండర్ 25 కేజీల కేటగిరిలో రెండో స్థానంను సాధించాడు. విజేత మైకేల్ పాల్ కు నిర్వహాకులు షీల్డ్, ప్రశంసపత్రంను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి మైకేల్ పాల్ ను ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ మిక్కిలి జోషెఫ్, విద్యార్థి తల్లిదండ్రులు మల్లెబోయిన ఉపేందర్, పుష్ప, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## స్వేరోస్ బీమ్ దీక్షను ను విజయవంతం చెయ్యండి.

### పాలేరు నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు కొండ్రు రామచంద్రు.

తిరుమలాయపాలెం, మార్చి 09 (ప్రభాత వార్త)

అక్షరం ఆర్థికం ఆరోగ్యం ఆత్మగౌరవం అందించే లక్ష సాధనలో ఈ నెల 15న మరిపెడ మండలం దంతాలపల్లిలో జరుగుతున్న స్వేరోస్ భీమ్ దీక్షను విజవంతం చెయ్యాలని పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు



అందరు తప్పకుండ పాల్గొనాలని నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు కొండ్రు రామచంద్రు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమం కు ముఖ్య అతిథులు స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ జ్ఞానయోధులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ఐ,పిఎస్ అడిషనల్ డిజిపి, పాల్గొని ఈ యొక్క భీమ్ దీక్షను ప్రారంభించునున్నారని ఆయన తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని యొక్క కార్యక్రమం ను విజయవంతం చెయ్యాలని పేర్కొన్నారు.




## ప్రతిఘటన పోరాటయోధుడు రాయల సుభాష్ చంద్రబోస్.

### పిండిప్రోలులో రవన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకత్వం

తిరుమలాయపాలెం, మార్చి 09(ప్రభాత వార్త)

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 10వ వర్ధంతి సందర్భంగా పిండిప్రోలులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజంద్ర ప్రసాద్ మాట్లాడతూ, కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) పార్టీలో సుదీర్ఘకాలంగా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉద్యమ బాధ్యతలు నిర్వహించారన్నారు. ప్రతిఘటన పోరాటపంథా లో 48 ఏళ్లపాటు తన జీవిత తుది శ్వాస వరకు రహస్య జీవితం గడిపారన్నారు. రవన్నకామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చేపట్టి నప్రజా యుద్ధపంథా మార్గంలో గోదావరి లోయ పోరాటాలను నిర్మించి వేలాది ఎకరాల భూములను పేద ఆదివాసి గిరిజన ప్రజానీకానికి సాధించి పెట్టాడన్నారు. ఆదివాసులకు అనేక గ్రామాలను నిర్మించి మోలిక సదుపాయాలు కల్పించి సమస్యలను తీర్చాడన్నారు. పార్టీని ఐక్యంగా ముందుకు తీసుకుపోవడానికి రవన్న కృషి ఎనలేనిదని అన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 2016 మార్చి 9వ తారీఖున బ్రెయిన్ స్ట్రోక్ గురై భౌతికంగా దూరం అవడం భారత విప్లవోద్యమానికి, విప్లవకారులకు తీవ్రమైన నష్టమన్నారు. కామ్రేడ్ రవ!!!న్నఆశయ సాధనకై అందరం పునరాంకితమవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్కె సుబహాన్, ఉమశంకర్, మోహన్ రావు,పోలేపొంగు నాగయ్య, గొర్రెపాటి వీరస్వామి, షబ్బీర్ పేరం వెనటేశ్వర్లు,మాగి విజయ్, లింగన్న,రాకేష్, లక్ష్మణ్ రమణ పాల్గొన్నారు.

## పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి..

### సర్పంచ్ మేడేపల్లి విజయ

కూసుమంచి, మార్చి 9 (ప్రభాతవార్త) :

అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారంతో చిన్నారులకి బలం చేకూరుతుందని కూసుమంచి మండలంలోని గట్టుసింగారం సర్పంచ్ మేడేపల్లి విజయ అన్నారు. స్థానిక ఒకటో అంగన్వాడి కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అంగన్వాడి కేంద్రాన్ని సిబ్బందితో శుభ్రం చేయించారు. పంచాయితీ పాలకవర్గంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తూ అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకి పోషకాహారం అందిస్తుందని తెలిపారు.అదే విధంగా రెండున్నర సంవత్సరాల వయస్సు నిండిన పిల్లలను తప్పకుండా అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని సూచించారు.అనంతరం ఆరుగురు చిన్నారులకి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం జానయ్య, పంచాయితీ కార్యదర్శి సాలె ఉపేందర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమయ్య, ఉపేందర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సువర్చల, అంగన్వాడీ టీచర్లు నీరజ, రమణ, ఆశ కార్యకర్త బొజ్జ వెంకటరమణ, తల్లులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఒక పక్క అభివృద్ధి మరోపక్క స్వచ్ఛంద సేవ..

**లక్ష్మీదేవి పల్లి గ్రామ సర్పంచ్ వెంకట్ నాయక్ పై అభినందనలు వెల్లువ..**

*.తిరుమలాయపాలెం, మార్చి 09(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం పరిధిలోని లక్ష్మీదేవి పల్లి తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ వెంకట్ నాయక్ పై గ్రామస్థులు ప్రశంసల జల్లు



కురిపిస్తున్నారు. సర్పంచిగా గెలుపొందిన కొద్దిరోజులనుండే సొంత నిధులతో అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటున్నారు. నిత్యం గ్రామములో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ఆదర్శ గ్రామపంచాయతీగా ఆదర్శ సర్పంచిగా నిలిచేందుకు పోటీపడుతున్నారు. దానికి తోడు సొంత నిధులతో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తూ మండల పరిధిలోనే ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన స్థానికులు మూడ్ చావలి, మూడ్ సేవలీ కుటుంబానికి ఐదువేల ఆర్థిక సహాయం అందించారు. వెంకట్ నాయక్ చేస్తున్న కార్యక్రమాలును చూస్తూ గ్రామస్తులు అతనిపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## ఉపాధి కూలీలకు ఆటో ఫ్రీ సౌకర్యం

**సామాజిక సేవలో తెలగమళ్ల రాంబాబు**

*నేలకొండపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:*

ఎర్రటి ఎండలో కిలో మీటర్ల దూరం పనికి వెళ్లాల్సి వస్తుంది. మధ్యాహ్నం ఇంటికి వచ్చే సమయంలో భగభగమండే ఎండను తట్టుకోలేక ఉపాధి కూలీలు అవస్థలు పడుతున్నారు. వారి బాధలను గుర్తించిన సామాజిక కార్యకర్త కూలీలకు అండగా నిలిచాడు. వివరాలు ఇలా ఉన్నాయి.



బోదులబండ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులకు కూలీలు దాదాపు రెండు కిలో మీటర్ల దూరం వరకు వెళ్లాల్సి వస్తుంది. ప్రతీ రోజు ఎండకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన ఆ గ్రామ సామాజిక కార్యకర్త తెలగమళ్ల రాంబాబు ఉపాధి కూలీలకు ఆటో ఫ్రీ సౌకర్యం కల్పించాలని నిర్ణయించుకున్నాడు. అంతే, గ్రామానికి చెందిన ఆటోలను కూలీలను ఉపాధి పని వద్దకు తీసుకెళ్లటం పనులు అయిన తరువాత కూలీలను ఇంటికి తీసుకరావటం కోసం ప్రత్యేకంగా ఆటో సౌకర్యం కల్పించారు. ప్రతీ ఆటో కు రూ.200 చొప్పున చెల్లిస్తున్నాడు. సోమవారం రోజు ఆరు ఆటోలను ఏర్పాటు చేసి 60 మంది కూలీలను ఆటోల ద్వారా తరలించాడు. ఉపాధి కూలీలకు ఆటో సౌకర్యం కల్పించిన సామాజిక కార్యకర్త తెలగమళ్ల రాంబాబును గ్రామస్తులు అభినందించారు. గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ తనకంటు ప్రత్యేక స్థానంను సంపాధించికుంటున్నారు. యువతను ఐక్యం చేసి సామాజిక కార్యక్రమాలలో స్పీడ్ పెంచారు. డ్రగ్స్ రహిసమాజం కోసం అవగాహన సదస్సలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలిచారు.

## కాంపౌండ్ వాల్ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్

**పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా**

**గ్రామ సర్పంచ్ రాందాస్ నాయక్**

*కారేపల్లి మార్చి 9 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని సూర్య తండా గ్రామ సర్పంచ్ బానోతు రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం సూర్య తండా గ్రామ పంచాయతీ లోగల పల్లె దవాఖానాకు



కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు సోమవారం గ్రామ సర్పంచ్ శంకుస్థాపన చేశారు. 5 లక్షల రూపాయల వ్యయంతో ప్రహరీ గోడ ఏర్పాటు చేయనున్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయ స్థలము నిర్మాణ పనులకు సంబంధించి అగ్రిమెంటును అధికారులకు అందజేస్తున్నామన్నారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పారిశుధ్య పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పంచాయతీలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పరిశుభ్రతలో ప్రజలుభాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సురేష్ పంచాయతీ కార్యదర్శి తేజావత్ భార్గవి ఉప సర్పంచ్ ధారావత్ సునీత వార్డు సభ్యులు ధనసరి రామ్మూర్తి అజ్మీర లక్కపతి హరిదాస్ బానోతు హరిలాల్ బి నిరోష భూక్య ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

**జిల్లా నాయకులు ఐల గ్రామ సర్పంచ్ వీరస్వామి**

*కారేపల్లి మార్చి 9 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ అభివృద్ధిలో రాజకీయాలకతీతంగా అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య రేకులగూడెం గ్రామ సర్పంచ్ మూతి వీరస్వామి లు అన్నారు. మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీలో రొట్టె మాకిరేవు గ్రామంలో గల రైతు వేదిక వద్ద సోమవారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలో ఏమైనా సమస్యలు ఉంటే వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రధానంగా గ్రామపంచాయతీ లో అంతర్ రహదారులకు సిసి రోడ్లు విద్యుత్తు మంచినీటి సౌకర్యం డ్రైనేజీ సౌకర్యం ఇతర మౌలిక సదుపాయాలు ఉండేలా చూస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యాచరణ ప్రణాళిక మేరకు పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ బుర్ర స్వామి గ్రామపంచాయతీ కార్యదర్శి ఈసం రవి వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు



## మృతి చెందిన బత్తిని కమలమ్మ కుటుంబానికి మద్దులపల్లి సర్పంచ్ ఆర్థిక సాయం అందజేత

**నివాళులర్పించిన ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, సామ మోహన్ రెడ్డి**

*కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో బత్తిని కమలమ్మ సోమవారం మృతి చెందారు. ఆమె మృతదేహంపై సర్పంచ్ పడిగ నాగమణి, ఉప



సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సామ మోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి సర్పంచ్ పడిగ నాగమణి రూ.5000ను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ జానపతీ వీరన్న, కర్లపాటి రాజు, ఎం. నాగయ్య, కె. కోటయ్య, కె. సైదులు, కె. గోపి, ఇమ్మడి వెంకన్న, బండ్ల పెద్దవెంకన్న, నిమ్మల సైదులు, కోట రాంబాబు, ఎం. సత్యం, బి రామారావు, ఈ. సురేష్, ఆర్. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లి లో పరిశుభ్రత పై ర్యాలీ

**పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్య సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు**

*కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను చాటుతూ సోమవారం ర్యాలీ నిర్వహించా రు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. డంపింగ్ యార్డ్ పరిసరాలను పరిశుభ్రపరిచారు. తడి పొడి చెత్త ఏరివేత పై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పడిగ నాగమణి, ఉపసర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కె. విక్రమ్, గ్రామ పెద్దలు సామా మోహన్ రెడ్డి ప్రసంగించారు. పరిసరాల పరిశుభ్రత ను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికిపరిసరాల పరిశుభ్రత ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పం చాయతీ పాలకవర్గ సభ్యులు పంచాయ తీ సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతులు, యువజనులు, వైద్య సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.



## అ ప్పాయి గూడెం పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

*కారేపల్లి మార్చి 9 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం సింగరేణి మండలం అ ప్పాయి గూడెం గ్రామపంచాయతీలో సోమవారం గ్రామపంచాయతీ సర్పంచి దండు ప్రవీణ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి పర్యవేక్షణలో పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహించారు. పంచాయతీ పరిధిలో గల బిక్య తండ గ్రామంలో పల్లె దవాఖాన గదులను పూర్తిగా పరిశుభ్రం చేయడంతో పాటు పరిసరాల్లో చెత్తాచెదారం తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సంక్షేమం కోసం ప్రభుత్వ నిర్వహిస్తున్న



కార్యాచరణ ప్రణాళికను విజయవంతమయ్యేలా ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా పరిసరాల పరిశుభ్రత లో ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలు తమ ఇంటి నుండి వాడుకనీరు రహదారుల పైకి రాకుండా ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇళ్ల పరిసరాల్లో ఖాళీ స్థలాలు ఉంటే వాటిలో చెత్తాచెదారాన్ని సంబంధిత యజమానులే తొలగించాలన్నారు. లేకపోతే ఖాళీ స్థలాలను గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకొని ఫినిషింగ్ ఏర్పాటు చేస్తుందన్నారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా బోర్ల మరమ్మత్తులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. వేసవికాలంలో ప్రజలు నీటి ఎద్దడి ఎదుర్కోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తనికెళ్ళలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

కొణిజర్ల మార్చి 9 ప్రభాత వార్త.

మండల పరిధిలో తనికెళ్ళ గ్రామం పార్థసారథి నగర్ యందు అంగరంగ వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన ఉత్సవం జరిగింది. మహిళా చైతన్యంమే సాధికారత సాధ్యం:సిస్టర్ మేరీఈ సందర్భంగా సెయింట్ అలోషియస్ ప్రిన్సిపల్ సిస్టర్ మేరీ, కరస్పాండెంట్ సిస్టర్ జూల్లీ మాట్లాడుతూ దేశానికి ఆవశమైన ఆకాశమంత అంబేద్కర్ ని ఆశయానికి తోడు నిలిచిన అమ్మ రమాబాయి త్యాగానికి, ఆర్యులు అందిన అంధకారంలో అగ్గి మీరుగూడై మెరసి అక్షరాలు దిద్దిన తల్లి సావిత్రిబాయి సాహసానికి, కష్టాలలో ఉన్న వారిని వెతికి మరీ సహాయం చేసిన మదర్ తెరిసా విశ్వమాతకు ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవాలని రాజకీయంగా ఆర్థికంగా సామాజికపరంగా అన్ని రంగాలలో మహిళలు రాణించాలని, అది సాధ్యం కావాలంటే ముందుగా చదువుకోవాలని, చదువుకుంటే గొప్ప గొప్ప ఉన్నతమైన స్థితిలో ఉండవచ్చని, అందుకనే మహిళలందరూ కూడా అధిక మొత్తంలో చదువుకొని ఈ సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని ఆమె ఆకాంక్షించేరు . మహిళలు అని రంగాల్లో ఎదగాలి..షేక్ రంజాన్..యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ మాట్లాడుతూ అదేవిధంగా మహిళలను నామమాత్రంగా చదివించడం కాకుండా ఉద్యోగం చేస్తూ తమ కాళ్ళ మీద నిలబడేలా ఎదగాలి అని. విద్యార్థిలోనే తమ ఆలోచనలు ఉన్నతంగా ఉండాలని, పురుషులతోపాటు పోటీ పడి ఆటల్లో కూడా రాణించి జాతీయస్థాయిలో గొప్ప పేరు తెచ్చుకో తెచ్చుకోవాలని . దీనికి మనమంతా సహకరించి మహిళలను చిన్నచూపు చూడకుండా సమాజంలో గౌరవప్రదంగా ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు.సమాజంలో మహిళలు అని రంగాలు రాణించాలి..ఎంపీపీఏ బండారుపల్లి లక్ష్మణ్జాతీయ యువజన సంఘాల అవార్డు గ్రహీత ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి వారి పీఏ బండారుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ సమాజానికి సమాజ మనుగడకు స్త్రీ ఒక మూలం. ఆమె లేనిదే ఈ జగత్ లేదు. సమాజంలో మహిళలు గౌరవింపబడాలి మహిళల పట్ల వివక్షత చూపకూడదు, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అనాగరిక రోజుల్లోనే మహిళలు ఎన్నో ఉద్యమాలు చేశారని వారిలో రాణి రుద్రమదేవి ఝాన్సీ లక్ష్మీ మ్రబాయి దుర్గాబాయి దేశముఖ్ సరోజినీ నాయుడు, విశ్వమాత మదర్ తెరిసా ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత, ఇలాంటి ఎందరో త్యాగమనులు మహిళల కోసం ఎన్నో పోరాటాలను చేసి మహిళలు ఈ సమాజంలో గుర్తింపు పొందాలని సంకల్పంతో వారి ప్రాణాలను కూడా సైతం లెక్కచేయకుండా ఎన్నో విజయాలను సాధించారు. కాబట్టి స్త్రీ లు ఈ లోకానికి వెలుగు. స్త్రీ వెనుక నిలిస్తే విజయం, ప్రక్కన నడిస్తే జీవితం, ముందు నడిస్తే చరిత్ర, కాబట్టి ఈ సమాజంలో మహిళలకు తగిన గుర్తింపుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి మాట్లాడుతూ ఈ సమాజంలో మహిళల పట్ల ఇప్పటికి కూడా అనేక హత్యలు మానభంగాలు సరియైన గుర్తింపు లేకపోవడం జరుగుతుందని మహిళల పట్ల వివక్షత ఈ సమాజం చూపకూడదని, మహిళలందరూ కూడా ఒక్క తాటి పైకి వచ్చి ఈ సమాజాన్ని మార్చాలని, పురుషులతో సమానంగా స్త్రీలు కూడా అన్ని రంగాలలో రాణించాలని, ఉదాహరణకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్మా, ఎంతోమంది ఐపీఎస్ ఐఏఎస్ స్థాయిలో స్త్రీలు ఉన్నారని, స్త్రీలు ఈ సమాజంలో ఒక గౌరవప్రదమైన వ్యక్తిగా ఎదగాలని, స్త్రీ లేనిదే మను కూడా లేదు. కాబట్టి ఈ సమాజం స్త్రీలను గౌరవించాలని వారు తెలియజేశారు. సామజిక కార్యకర్తలకు సహకరించండి: విశ్రాంత ఉద్యోగులు తగరం బాలస్వామిఅదేవిధంగా విశ్రాంత ఉద్యోగులు తగరం బాలస్వామి మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ప్రజలకు అందుబాటులో ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఏ కష్టం వచ్చినా ముందుండి నడిచే వ్యక్తులకు సహకరించాలని, అదే విధంగా పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా సమాజంలో తగిన గుర్తింపు ఉండాలని, స్త్రీలు కూడా రాజకీయంగా ఆర్థికంగా సమాజంలో తగిన గుర్తింపు తీసుకురావడానికి స్త్రీలందరూ కూడా పాటుపడాలని, ఆ రోజుల్లో స్త్రీల యొక్క శ్రేయస్సు కోసం ఎంతోమంది త్యాగమనులు ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.కళా సారధి బీరేల్లి రమణ ఆలపించిన గీతాలను మహిళల ఆలోచింప చేశాయి. ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ మెంబర్ యాస జ్యోతి,మాజీ వార్డ్ మెంబెర్ యాస లక్ష్మి మ్ర, ఐద్వా సీనియర్ నాయకురాలు పెద్ద మల్ల పద్మినీ తిలకం, పేరసాని సుధ కుమారి, భూరు మంగమ్మ, బండారుపల్లి రాధ,మాచర్ల జ్యోతి,పాపిట్ల ధనలక్ష్మి మ్ర , కోర్లకంటి ప్రమీల, కోర్లకంటి సుజాత, మాచర్ల మరియమ్మ, చాట్ల మేరమ్మ, కొర్ల కంటి విజయమ్మ, రేడపేంగి కమలమ్మ,వేము జ్యోష్ణ , తగరం యేసు మణి,12వ మాజీ వార్డ్ మెంబర్ చాట్ల భాస్కరరావు, ఏడవ మాజీ వార్డ్ మెంబర్ కొర్లకంటి రవికుమార్, కంచర్ల ప్రసాద్, చాట్ల జయరాజు, కొర్లకంటి రిషి, గోడల చరణ్ కుమార్,యువకులు ఉత్సాహవంతులు మమత హాస్పిటల్ నందు రక్త పరీక్షల విభాగములో పనిచేస్తున్న తగరం బుచ్చిబాబు, యువతి యువకులు మాచర్ల రమేష్, రేడపంగి బాల యేసు, బండారుపల్లి వివేక్ కుమార్, పాపిట్ల వీరతదితరులు పాల్గొన్నారు.



## స్త్రీ గౌరవం సమాజ అభివృద్ధికి పునాది

### దేశ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్ర కళ మురళీకృష్ణ

వైరా టౌన్ మార్చి 9 (ప్రభాతవార్త)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కె వి సి ఎం రెసిడెన్షియల్ స్కూల్ నందు క్లబ్బుల అధ్యక్షులు వై బుచ్చి రామారావు . జాలా పుల్లారావు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ పాసుంగల పాటి రాధిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదు, స్త్రీ లేనిదే గమనం లేదు. ఒక చిన్నారిగా, సోదరిగా, భార్యగా,తల్లిగా, శక్తి స్వరూపిణిగా ఇలా స్త్రీ జీవితంలో ఎన్నో పాత్రలు పోషిస్తూ, కుటుంబ బాధ్యతలను తన భుజాలపై మోస్తుంది అని, మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని,మహిళలకు విద్య, ఆత్మవిశ్వాసం, అవకాశాలు కల్పిస్తే వారు సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. లయన్స్ కంటి హస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ నేటి మహిళలు విద్య, సాంకేతికత, వ్యాపారం వంటి అనేక రంగాల్లో విశేష విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, రాజకీయ రంగంలో కూడా ఈరోజు మహిళలు దూసుకుపోతున్నారని.ఈ రోజు కేవలం శుభాకాంక్షలు చెప్పుకునే రోజు కాకుండా, మహిళల హక్కులతో పాటు, సమాజంలో వారికి ఉండాల్సిన గౌరవాన్ని గుర్తుచేసుకునే రోజు అని పూర్వం నుండి ఇప్పటి వరకు, ఎందరో మహిళలు ఎన్నో అడ్డంకులను ఎదిరించి, ఆత్మగౌరవంతో నిలబడి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించుకుంటూ. శాస్త్ర సాంకేతిక రంగం నుండి అంతరిక్షం వరకు, క్రీడల నుండి రాజకీయాల వరకు,స్త్రీలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు అని అన్నారు. ప్రిన్సిపల్ పాసంగుల పాటి రాధిక మాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజం, దేశ నిర్మాణంలో కీలక స్థానాన్ని కలిగి ఉన్నారని, విద్యార్థినులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించు కుని కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు,జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, జిల్లా మహిళా సెలబ్రేషన్ చైర్మన్ ఉండ్రు వరలక్ష్మి మ్ర, లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత, క్లబ్బు సెక్రటరీ చెరుకూరు శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ, ఉయ్యూరు రామకృష్ణ, గజ్జల కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, గజ్జలమణి, నాళ్ల నాగమల్లేశ్వరి, సుగ్గల మాధవి, రంగా వాసవి, నూకల అన్నపూర్ణ, మిట్టపల్లి అనురాధ, జాలమహాలక్ష్మి మ్ర, 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి మ్ర, మాదినేని నాగరాణి, ఏడు నూతల శ్రీదేవి, చింతోజు సీత పెనుగొండ ఉపేందర్ రావ్, రంగా సత్యనారాయణ, కొమిరిశెట్టి శ్రీధర్, పుష్పావతి ఏపూరి రాజారావు, గంగవరపు కిషన్, రాయి టీచర్లు బి శారద జరీనా బేగం, పావని పి శారద ఎస్ కే గౌసియా మోనిక తదితరులు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ ఉద్యోగులు

## నిరసన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### యుటిఎఫ్ మండల అధ్యక్షులు నల్లమోతు

### శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు

కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ ఉద్యోగులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం



చేశారు.న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు.కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి ఆదుకోవాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఉద్యోగుల సమస్యలు పరిష్కార మయ్యేంతవరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు రైతులంతా హాజరుకండి

### కామేపల్లి ఏవో తారా దేవి

కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:



కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, పాత లింగాల,కొమ్మినేపల్లి రైతు వేదికల లో మంగళవారం ఉదయం 9:30 గంటల కు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య తారా దేవి సోమవారం తెలిపారు.యూరియా మొబైల్ యాప్ ద్వారా బస్తాలు బుక్ చేసే విధానం పై అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు.యూరియాను తగిన మోతాదు లో వాడటం,ప్రకృతి వ్యవసాయంపై కూడా శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తార ని తెలిపారు.ఆయిల్ పామ్ తోటలో వరిని అంతర పంటగా పండించడం, ప్యారాక్వా ట్ కలుపు మందు మనుషులపై చూపిం చే విష ప్రభావం పై అవగాహన కల్పిస్తా రని తెలిపారు.రైతులు తమ సందేహాల ను నివృత్తి చేసుకోవచ్చన్నారు.మండల పరిధిలోని రైతులు ఈ కాన్ఫరెన్స్ కు హాజరుకావాలని ఆమె కోరారు.ఈ సదవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## అమ్మవారికి బోనాల సమర్పణ

తల్లాడ, మార్చి 09, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో సోమవారం రజక సంఘం ఆధ్వర్యంలో దేవతామూర్తులను ప్రభలతో ఘనంగా ఊరేగించి, అమ్మవారికి బోనాలు సమర్పించారు. మూడు రోజుల పాటు దగ్గుల శ్రీనివాసరెడ్డి గ్రౌండ్‌లో జరిగే ఈ ఉత్సవాల్లో పటం కళాకారులు ప్రదర్శించిన హరికథలు అలరించాయి. ఊరేగింపు సందర్భంగా దేవతలకు ఇంటింటికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై నిరక్ష్యం వహించవద్దు.

**సమన్వయంతో గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.**

**తెలంగాణలో గ్రామాల రూపురేఖలు మార్చే యాక్షన్ ప్లాన్.**

**గ్రామ అభివృద్ధి దిశగా..తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రణాళిక.**

**వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్.**

ఏన్కూరు, మార్చి 09, ప్రభాత వార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజా ప్రతినిధులు..అధికారులు నిరక్ష ్యమ్లు వ హించవద్దని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ హెచ్చరించారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని రైతు వేదిక భవనము నం దు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామ అభివృద్ధి 99 రోజుల కార్యచరణ ప్ర ణాళిక లో భాగంగా.. సర్పంచులు..ఉపసర్పంచులు..పంచాయతీ కార్యదర్శు లు..అధికారులతో సమీక్ష సమావేశంను ఎంపీఓ జీవీఎస్ నారాయణ అధ్యక్ష తన నిర్వ హించారు.ఈ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా మాలోతురాం దాస్ నాయక్ పాల్గొని..పలు కీలక సూచనలు చేశారు.గ్రామాల సమగ్ర అభి వృద్ధి లక్ష్యంగా.. ప్రభుత్వ రూపొందించిన ఈ ప్రణాళికను అధికారులు..ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ..రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అమలు చేస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యచరణ ప్ర ణాళిక అమలులో పంచాయతీ కార్యదర్శులు..సమన్వయంతో గ్రామాలఅభి వృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళి కలపై పలు సూచనలు చేస్తూ గ్రామాలలో ఉన్న ప్రధానమైన సమస్యలను గు ర్తించి దానికి సంబంధించిన నివేదికలు తయారు చేసుకోవాలని కార్యదర్శుల ను..సర్పంచులను ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపా యాల కల్పన..పారిశుద్ధం మెరుగుదలే లక్ష ్యంగా పనిచేయాలని ఆయన అ న్నారు.అదే విధంగా మండలంలో ఇందిరమ్మ ఇండ్లు త్వరతగతిన పూర్తి చే యాలని ఆయన అన్నారు.ఏప్రిల్ నెలలో మరి కొంత మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఆయన అన్నారు.ఈనెల ఆరో తేదీ నుంచి..జూన్1 2వ తేదీ వరకు ఏ రోజు ఏపని పూర్తి చేయాలో స్పష్టమైన గ డువు విధిస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తె లిపారు.ఈ కార్యక్రమాన్ని అధికారులు ఛాలెంజ్ గా తీసుకోవాలని ఆయన ఆ దేశించారు.ఇది ప్రజలకు చేరువుగా ఉండే.. ఫ్రెండ్లీ ప్రభుత్వం అని ఆయన పే ర్కొన్నారు.గ్రామాలలో రహదారులు..పారిశుద్ధం..త్రాగునీటి సరఫరా..పచ్చ దనం పెంపు వంటి అంశాలను ప్రధానంగా తీసుకొని పనులను వేగవంతం చే యాలని అధికారులను ఆయన ఆదేశించారు.ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రో జుల ప్రణాళిక ద్వారా గ్రామాల రూపు రేఖలు మారాలని..ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి పనులు నాణ్యతగా..పూర్తి చేయాలని ఆయన అన్నారు.ప్ర జా సమస్యలను పరిష్కరించడం..ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతం గా అందించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆ యన తెలిపారు.గ్రామ పంచాయతీలలో పరిసరాల పరిశుభ్రత..కార్యాలయా లలో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్..ప్రజారోగ్యం..రోడ్డు భవన నిర్మాణాలు..రైతు సంక్షేమం.. వ్యవసాయం.. విద్య.. యువత..( కీడలు.. మహిళాల అభ్యున్నతి.. పర్యావరణము తదితర అంశాలు పూర్తి చేయాలని ఆయన అన్నారు.గ్రామ అభివృద్ధి కార్య క్రమాలలో ప్రజల భాగస్వామ్యం కూడా ముఖ్యమని ఆయన అన్నారు.వేసవిలో గ్రామపంచాయతీలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూసు కోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకు ఆయన ఆదేశించారు.గ్రామాల అభి వృద్ధి పూర్తి స్థాయిలో జరగాలని ఆయన అన్నారు.ప్రభుత్వ అభివృద్ధి పథకా లు ప్రజల వద్దకు చేరవేయాలని ఆయన అన్నారు.మన మందరము కలిసి క ట్టుగా పని చేయాలని ఆయన అన్నారు.గ్రామాలలో తడి పొడి చెత్త వేరు సేక రణ..పిచ్చి మొక్కల తొలగింపు..ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు వి స్తృతంగా చేపట్టాలని ఆయన సూచించారు.గ్రామాలలో రోజువారి నిర్వహిం చే కార్యక్రమాలలో నిరక్ష్యం వహించవద్దని.. జిల్లా అధికారుల పరిశీలనకు వ స్తారని ఆయన సూచించారు.గ్రామస్తులు కూడా అభివృద్ధి పనుల్లో చురుకు గా పాల్గొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇచ్చామని.. ఊరికి..బజార్ కి రోడ్లు అందం అని ఆయన అ న్నారు.మార్చి 30 నాటికి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగాలని ఆయన అధికారులకు ఆదేశాలు ఆయన జారీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తానని ఆయన తె లిపారు.గడ్డిల్లు..రేకులు ఇల్లు..గుడిసె ఇల్లు ఉన్న వారంతా ఇందిరమ్మ ఇండ్ల కు అర్హులని ఆయన అన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు అంతా అ ధికారులకు సహకరించాలని ఆయన కోరారు.తెలంగాణలో గ్రామాల రూపు రేఖలు మార్చే యాక్షన్ ప్లాన్ అని ఆయన అన్నారు.గత పది సంవత్సరాలు పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పులు పాలు చేసి అభివృద్ధిని పక్కన పెట్టారని ఆయన అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్ని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పదంలో నడపడం కో సం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చే స్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించి..ప్రతి ఒక్కరికి పథకా లు అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని ఆయన అ న్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరూ బాధ్యతో పని చేయాలని ఆ యన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి,తిమ్మా రావుపేట విద్యుత్ ఏడిఈ మ హమ్మద్ యాసీన్,మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు,వైరా డివిజన్ విద్యుత్ డిఈ రమేష్, ఏన్కూరు విద్యుత్ ఏఈ ఉమాకాంత్, ఎస్ఐ నార బోయిన సంధ్య,ఎంపీడీవో సూపరింటెండెంట్ కృష్ణ,వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు స్వర్ణ నరేందర్,మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,వా సిరెడ్డి నాగేశ్వరరావు,మేడ ధర్మారావు,తాళ్లూరి నవీన్,నాగరాజు,సాయి,గ్రా మ పంచాయతీల కార్యదర్శులు,గ్రామా పంచాయతీల సర్పంచులు,ఉప స ర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, కాంగ్రెస్ మండలనాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ పండుగ

**– ముత్యాలమ్మ పండు కాకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు**

**దుమ్ముగూడెం ప్రభాత వార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని చెరుపల్లి గ్రామంలో ముత్యాలమ్మ పండుగ ఘనంగా జరిగింది ఈ నెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ముగింపు కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పటేల్ రేసు వీరాస్వామి పాకలపాటి శ్రీనివాస వర్మ సినీ దర్శక నిర్మాత విజయ్ వర్మ వెంకన్న రాజు రామ చంద్ర రాజు ల నేతృత్వంలో జరిగిన ఈ ఈ పండుగ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించారు భద్రాచలం శాసనసభ్యుడు డా. తెల్లం వెంకటరావు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ సిఐ వెంకటప్పయ్యలు శ్రీ ముత్యాలమ్మ వారికి పూజలు నిర్వహించారు జాతర నిర్వాహకులను ప్రశంసించారు ఆదివాసీ పరిషత్ నాయకుడు ముర్రం వీరభద్రం నారాయణ రావు పేట సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ కాంగ్రెస్ మండల నాయకులు ఆపక శ్రీను, ఇరప వీర్రాజు తదితరులు ముగింపు వేడుకలలో పాల్గొని వేడుకలు జరిగిన తీరుని ప్రశంసించారుయువత ప్రభుత్వ పథకాలని సద్వినియోగం చేసుకోవాలిఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్ ఎల్ ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు గ్రామానికి చెందిన రేసు అహల్యా రాంబాబు స్థాపించిన టైలరింగ్ ఉపాధి సంస్థను ప్రారంభించి యువత ఉపాధి దిశగా పయనించి ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.





## బాలమేళా జిల్లా స్థాయికి ఎంపికైన ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే తొలిసారిగా బాలమేళ



కార్యక్రమములో భాగంగా విద్యా సంబంధిత గ్రంథాలయ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి చొరవతో పాఠశాల స్థాయి నుండి మండల స్థాయిలో దుమ్ముగూడెం మండలంలో నర్సాపురం కాంప్లెక్స్ పరిధి నుండి జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన నాలుగు పాఠశాల ఉపాధ్యాయులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు సోమవారం నర్సాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుని కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారుబోధనాపకరణాలకు చోటు లేకుండా విద్యార్థి కేంద్రంగా చేసుకొని అంతర్గత సామర్థ్యాలను వెలికి తీసే దిశగా నిర్వహించిన పాఠ్యాంశ అనుగుణంగా విద్యా సంబంధిత మరియు గ్రంథాలయానికి సంబంధించిన పోటీలలో విజయం సాధించటం చాలా అంకితభావంతో ఉపాధ్యాయుల సమిష్టి కృషితో మాత్రమే సాధ్యమవుతుందని ఇటువంటి కార్యక్రమానికి నాయకత్వం వహించిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించడం తమకు ఎంతో తృప్తినిచ్చిందని బెక్కంటి అభిప్రాయం వ్యక్తం చేశారుఈ సందర్భం పురస్కరించుకొని ఎస్ రమేష్ బాబు ప్రాథమిక పాఠశాల ధర్మాపురం, సిహెచ్ నాగేంద్ర కుమార్ ప్రాథమిక పాఠశాల డి.కొత్తగూడెం వి నాగమణి ప్రాథమిక పాఠశాల నందుల చలక ఎస్ శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల కే దంతెనం పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు జిల్లా స్థాయి పోటీల్లో కూడా అవార్డు అందుకొని దుమ్ముగూడెం మండల కీర్తి ప్రతిష్టలను జిల్లాలో ముందు వరుసలో నిలపాలని ప్రధానోపాధ్యాయులకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ జి.దుర్గారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం.తిరుమల రావు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 09:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సోమవారం సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమల రావు పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా పీకే ఓసీ బెల్ట్ కన్వేయర్ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై సమీక్ష నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏరియాకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని మణుగూరు ఏరియాలో కొనసాగుతున్న గనుల కార్యకలాపాలు, అభివృద్ధి పనులు, ఉత్పత్తి పరిస్థితులు, యంత్రాల నిర్వహణ మరియు భద్రతా చర్యలపై డైరెక్టర్ కు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా వినియోగించడంతో పాటు ఆధునిక పెద్ధతులను అచుటు చేయడం ద్వారా గనుల కార్యకలాపాలను మరింత సమర్ధవంతంగా నిర్వహించవచ్చుని తెలిపారు. ఉత్పత్తి లక్ష్యాలను సాదించేందుకు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ , జీఎం (సివిల్) డి. వెంకటేశ్వర్లు, ఎస్వో టూ డైరెక్టర్ కేశవ రావు, ఏరియా అధికారులు శ్రీనివాస్, రమేశ్, కరీముల్లా, ఆర్.ఎస్. గౌడ, ఎస్ మధుసూదన్, సురేశ్ , శ్రీనివాస్ ,డి.వి.ఎస్.ఎన్ ప్రవీణ్, ఇతర ఉన్నత అదికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.